# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 201 | గురువారం 17-07-2025 | పేజీలు : 12 | వెల-3




# మా రూటే.. సెప రేటు..!

- కార్పొరేషన్‌లో శానిటేషన్ విభాగం తీరు ఇది
- ఇప్పటికే పరిమితికి మించి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ల నియామకం
- మరికొంతమంది అవసరమని ఫైల్ సిద్ధం చేస్తున్న అధికారులు
- జీఓ 218కు విరుద్ధంగా నిర్ణయాలు.. పోస్టింగ్‌ల వెనుక అవినీతి వ్యవహారం!
- సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు





# ఇష్టారాజ్యంగా బెల్టు షాపుల దందా

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా విక్రయాలు

సిండికేట్లుగా మారుతున్న కొందరు మద్యం వ్యాపారులు

సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరిక బేఖాతర్

కొన్ని గ్రామాల్లో షాపుల నిర్వహణకు వేలం పాటలు

భామిని టు బత్తిలి, గంగాడ టు వంగరకు సరఫరా

తూతూమంత్రంగానే దాడులు



# హస్తినలో ముగిసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశం

దాదాపు గంటన్నర పాటు సమావేశం

కేంద్రం ఎదుట వాదనలు వినిపించిన ఇరు రాష్ట్రాలు

## రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలిపిన పవన్ కళ్యాణ్



రవితేజకు పితృవియోగం

గతరాత్రి హైదరాబాదులో

కన్నుమూసిన రాజగోపాల్ రాజు

ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన

పవన్ కల్యాణ్

# తెలంగాణ మహిళలు సిద్ధమా..?

అకౌంట్ లోకి రూ. 2,500.. ఎప్పటి నుండి ప్రారంభం అంటే..




హైదరాబాద్ జులై 16 పల్లె వెలుగు ప్రతినిధి:



కార్తెలు

కరిగిపోతున్నా రాలని చినుకులు..

- వేసవి ముగుస్తుండగానే మొదలైన వర్షాలు
- రెండు నెలలు కావస్తున్నా కురవని భారీ వర్షం-వెలవెలబోతున్న ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు
- జోరందుకోని వరి నాట్లు.. వాడిపోతున్న పత్తి మొలకలు

# వానమ్మా.. ఒక్క సారి రావమ్మా..

# మహిళలను కోటీశ్వరులు చేస్తాం



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

# మా రూటే.. సెపరేటు..!

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లోని శానిటేషన్ విభాగంలో ఉద్యోగులు ఎంత మంది ఉండాలి అనే దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయితే దీనికి విరుద్ధంగా కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ శాంక్షన్‌కు మించి శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)లు ఉన్నారు. మరికొంత మందిని అదనంగా తీసుకోవటానికి తాజాగా ఫైల్‌ను సిద్ధం చేశారు. ఈ వ్యవహారంలో భారీగా ముడుపుల పర్వం నడుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) జారీ చేసిన జీవో నెంబర్ 218 ప్రకారం ప్రతి 40 వేల మంది జనాభాకు ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉండాలి. ఈ లెక్కన విజయవాడ నగరానికి మొత్తం 33 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అవసరం. కానీ, ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలో 78 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పనిచేస్తున్నారు. అంటే సగానికిపైగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అదనంగా ఉన్నారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ అధికారులు ఇష్టానుసారంగా శాంక్షన్ పోస్టులకు మించి శానిటరీ ఇన్‌స్పెక్టర్లను తీసుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు.

**అవసరం ఉంటే ప్రభుత్వానికి నివేదించాలి** సహజంగా ఒకరిద్దరి అవసరం ఉంటే.. ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి అనుమతులు తీసుకోవాలే తప్ప.. సొంత నిర?యాలు తీసుకోకూడదు. కానీ, కార్పొరేషన్ అధికారులు ఇప్పటికే అదనంగా ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లను తప్పించకుండా మరో ఐదారుగురికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఇవ్వాలని భావిస్తున్నారు. సచివాలయాలలో పనిచేసే హెల్త్ సెక్రటరీలు కొంత మందికి శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పోస్టింగ్‌లు ఇచ్చేందుకు ఫైల్‌ను సిద్ధం చేశారు. ఈ ఫైల్ వెనుక భారీ ఎత్తున మామూళ్ల పర్వం నడిచిందన్న ఆరోపణలు వస్తున్నాయి. రేపు ఈ పోస్టింగుల మీద ఎవరైనా కోర్టుకు వెళితే ఉన్నతాధికారులు కోర్టులలో చేతులు కట్టుకుని నిలబడాల్సి వస్తుంది.

**జనాభా ప్రకారం చూస్తే..** విజయవాడ నగర జనాభా ప్రకారం ప్రతి 40 వేల జనాభాకు ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ముగ్గురు శానిటరీ మేస్త్రీలు ఉండాలి. ఈ లెక్కన 33 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వారికి 99 మంది శానిటరీ మేస్త్రీలు ఉండాలి. ప్రస్తుతం కార్పొరేషన్‌లో 78 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు 113 మంది శానిటరీ మేస్త్రీలు ఉన్నారు. వీరు కాకుండా లీడ్ మేస్త్రీల పేరుతో 173 మందిని అనధికారికంగా తీసుకున్నారు. ఇది కూడా శాంక్షన్‌కు విరుద్ధంగానే జరిగింది. విజయవాడ నగరంలో వార్డు సచివాలయాల పరిధిలోకి కొత్తగా 260 మంది హెల్త్ సెక్రటరీలు వచ్చారు. కార్పొరేషన్‌కు ఇంత మంది ఉన్నా కూడా లీడ్ మేస్త్రీల పేరుతో అనధికారికంగా తీసుకుని ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పొడిచారు.

**శానిటరీ సూపర్ వైజర్ పోస్టుకు అవకాశం ఉన్నా..** ఇక శానిటరీ సూపర్ వైజర్ల విషయానికి వస్తే ప్రతి ఐదుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఒక శానిటరీ సూపర్ వైజర్ (ఎస్ఎస్) ఉండాలి. ఈ లెక్కన ఆరుగురు శానిటరీ సూపర్ వైజర్లు ఉండాలి. కార్పొరేషన్‌లో ప్రస్తుతం ఐదురుగు శానిటరీ సూపర్ వైజర్లే ఉన్నారు. కాబట్టి శానిటరీ సూపర్ వైజర్ పోస్టు ఒకటి కావాలని అదనంగా ప్రభుత్వాన్ని అనుమతి అడిగి తీసుకోవచ్చు. అవసరమైన వాటిని వదిలేసి.. శాంక్షన్ లేకపోయినా.. అనధికారికంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పోస్టులను తీసుకోవటంలోని ఔచిత్యమేమిటో అర్థంకావటం లేదు. విజయవాడలో ఇబ్బడిముబ్బడిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లను తీసుకున్నా.. ఆ స్థాయిలో పరిస్థితులు ఏమీ మెరుగుపడలేదు. పైగా అవినీతి పెరిగిపోయింది.

# ఇష్టారాజ్యంగా బెల్టు షాపుల దందా

'మద్యం దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు జరగాలి, ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తాం.' అని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే జిల్లాలో మాత్రం ఇందుకు భిన్న పరిస్థితి నెలకొంది. ఎక్కడికక్కడే బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. కొందరు మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి తమ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి హెచ్చరికను సైతం పట్టించుకోవడం లేదు. పల్లె, పట్టణ ప్రాంతాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ.. అధిక లాభాలు ఆర్జిస్తున్నారు. కాగా పట్టణాల్లో పోలిస్తే గ్రామాల్లో బెల్టు దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే కొన్నిచోట్ల పోటాపోటీగా ఆ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. బలిజిపేట మండలం చిల కలపల్లిలో రూ.3 లోక్షలకు ఒకరు బెల్ట్ దుకాణాన్ని దక్కించుకున్నారు. అదే మండలంలో శివరాంపురం, పనుకువలస, సుభద్ర, పెద్దింపేట తదితర గ్రామాల్లోనూ బెల్ట్ షాపుల నిర్వహణకు బహిరంగంగానే వేలం పాట నిర్వహించారని తెలుస్తోంది.

**ఇదీ పరిస్థితి..**నియోజకవర్గ కేంద్రాలతో పాటు ప్రధాన గ్రామాల్లో ఎక్కడికక్కడే బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. సిండికేట్‌లు ఒక్కో బాటిల్‌పై రూ.ఐదు నుంచి రూ.పది అదనంగా ఇచ్చి మద్యం కొనుగోలు చేసుకుంటున్నారు. అయితే గ్రామాల్లో డిమాండ్‌ను బట్టి వారు ఒక బాటిల్‌పై అదనంగా రూ.20 నుంచి రూ.30 పెంచి అమ్మకాలు చేపడుతుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గంగాడ టు వంగర ..** బెల్టు దుకాణాలకు మద్యం షాపుల నుంచే మద్యం సరఫరా జరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఈ మేరకు బలిజిపేట మండలం గంగాడ నుంచి విజయనగరం జిల్లా వంగర మండలానికి మద్యం తరలిస్తున్నారు. వంగర మండలంలో పలు గ్రామాలు గంగాడకు దగ్గరగా ఉన్నాయి. దీంతో కొందరు గంగాడ నుంచి మద్యం కొనుగోలు చేసి ఆయా గ్రామాల్లోని బెల్ట్‌షాపుల ద్వారా విక్రయాలు చేపడుతున్నారు.

**భామిని నుంచి బత్తిలి** భామిని మండలం బత్తిలి గ్రామంలో మద్యం దుకాణం లేదు. ఇక్కడున్న గీత కార్మికులకు దుకాణాన్ని కేటాయించాల్సి ఉంది. అయితే అదునుగా కొందరు బత్తిలిలో బెల్ట్ దుకాణాలు తెరిచారు. భామిని నుంచి మద్యం బాటిళ్లు తీసుకొచ్చి ఈ గ్రామంలో విక్రయిస్తున్నారు.

**కేవలం బెల్ట్ దుకాణాలకే సరఫరా...** జిల్లాలోని ఒక మండలంలో ఐదు మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే అందులో ఒక దుకాణం నుంచి కేవలం బెల్ట్ షాపులకే మద్యం సరఫరా అవుతుంది. మిగిలిన నాలుగు దుకా ణాల నుంచి రిటైల్ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.

**తూతూ మంత్రంగా దాడులు..** కొన్ని ప్రాంతాల్లోని బెల్ట్ దుకాణాలపై ఎక్సైజ్ సిబ్బంది తూతూమంత్రంగా దాడులు నిర్వహిస్తున్నారనే వ్యాఖ్యలు లేకపోలేదు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు మొత్తంగా 292 కేసులు నమోదు చేశారు. 292 మందిని అరెస్ట్ చేసి.. 508.2 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.

**ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం** ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బెల్ట్‌షాపుల కట్టడికి చర్యలు తీసుకుంటాం. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభిస్తాం. బెల్ట్‌షాప్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు.

# వానమ్మా.. ఒక్కసారి రావమ్మా..

కార్తెలు కరిగిపోతున్నా చిరుజల్లులే తప్ప భారీ వర్షాల జాడలేదు. 'పూనాస' సాగు ప్రారంభమై రెండు నెలలు దగ్గర పడుతున్నా వర్షాలు లేక సాగు పనులు జోరందుకోవడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానకాలం సాగుపై వర్షాభావ పరిస్థితులు, కమ్ముకుంటున్న కరువు మేఘాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. జిల్లాలో ప్రధానంగా ఉన్న శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర? అనంతగిరి ప్రాజెక్ట్, ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లతో పాటు చెరువులు, కుంటల్లోకి నీరు చేరగా వెలవెలబోతున్నాయి. మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో డెడ్ స్టోరేజీకి చేరుకుంటున్నాయి. మిడ్ మానేరు ప్రాజెక్టులో 27.55 టీఎంసీల సామర్థ్యం కాగా 6.833 టీఎంసీల నీటి నిల్వ ఉంది. దీంతో పాటు 3.50 టీఎంసీల సామర్థ్యం గల అన్నపూర? ప్రాజెక్టులో 1.22 టీఎంసీలు, ఎగువ మానేరు ప్రాజెక్టులో 2.0 టీఎంసీలకు 0.61 టీఎంసీలు నీటి నిలువలు ఉన్నాయి. రోళ్లు పగిలే రోహిణీకార్తెలోనే వర్షాలు ఆశలు రేకెత్తించి ఆ తర్వాత చిరుజల్లులతో దిగాలు పరుస్తోంది.

జిల్లాలో వరినాట్లు జోరు లేక సగం వరకు కూడా నాట్లు పడలేదు. తొలి వర్షాలతో పత్తి విత్తనాలు వేసుకున్న రైతులు మొలక దశలో నీళ్లు లేక వాడిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.

**జిల్లాలో 32 శాతం లోటు వర్షపాతమే...** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ మాసం నుంచి ఇప్పటివరకు 46 రోజుల్లో 2032.5 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం 158.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో 32 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలోని బోయిన్‌పల్లి, చందుర్తి, వేములవాడ రూరల్, వేములవాడ, సిరిసిల్ల, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతంలో కోనరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాలు ఉన్నాయి. గత సంవత్సరం 728.5 సాధారణ వర్షపాతానికి 896.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

**సాగని సాగు....** జిల్లాలో వానకాలం సాగు జోరుగా సాగడం లేదు. రెండు పాయింట్ 2.43 లక్షల ఎకరాల సాగు అంచనాలో ఇప్పటివరకు 1.16లక్ష ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు.

వర్షాభావ పరిస్థితులతో వరి నాట్లు సగం కూడా పూర్తికాలేదు. పత్తి సాగు మాత్రం ముందస్తుగానే విత్తనాలు వేసుకోవడంతో చివరి దశకు చేరుకుంది. జిల్లాలో వానాకాలంలో 2లక్షల 43వేల 766ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు. వరి సాగు లక్షా 84వేల 860 ఎకరాలు, మొక్కజొన్న 1,600 ఎకరాలు, పత్తి 49,760 ఎకరాలు, కందులు 1,155 ఎకరాలు, పెసర 79 ఎకరాలు, ఇతర పంటలు 6,304 ఎకరాలు, ఇతర పంటలు 6,900 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేశారు. జిల్లాలో ఇప్పటివరకు వరి సాగు 71,690 ఎకరాలు, మొక్కజొన్న 2,403 ఎకరాలు, పత్తి 41,840 ఎకరాలు, కందులు 391 ఎకరాలు, పెసర 15 ఎకరాలు, ఇతర పంటలు 16 ఎకరాలు, ఇతర పంటలు 6,900 ఎకరాల్లో సాగు చేశారు.

# మహిళలను కోటీశ్వరులు చేస్తాం

'మహిళలు వ్యాపారులుగా ఎదిగి నలుగురికి ఉపాధి కల్పిం చాలని, కష్టాలు, కన్నీళ్లను అధిగమించి ఇక్కడ వరకు వచ్చారు.. ఒకప్పుడు భర్తను చేయి చాపి డబ్బులు అడుక్కునే స్థితి ఉంటే.. ప్రస్తుతం వాళ్లు మనల్ని అడిగే పరిస్థితికి ఎదిగాం.' అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గత ప్రభుత్వం మహిళలకు 3,500 కోట్ల వడ్డీ సొమ్మును ఎగ్గొడితే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రెగ్యులర్‌గా రుణాలు ఇస్తున్నామని, మహిళలను కోటీశ్వరులను చేయ డమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతు న్నదని, రెండు, మూడు మాసాల్లో చీరలు పంపిణీ చేస్తామని, వీఓల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఇందిర మ్మలాగా శక్తిమంతురాలిగా ఉండాలని సీఎం రేవంత్ కోరుకుంటున్నారని అన్నారు. కోటి మందిని కోటీశ్వర్లును చేసేందుకు సీఎం కంకణం కట్టుకు న్నారని అన్నారు. మాటల్లో కాకుండా తాము అధి కారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, అంతేగాకుండా వారిని ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేశామన్నారు. మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించామ న్నారు. రుణాలు ఇవ్వడమే గాకుండా వారిని వ్యాపారులుగా ఎదిగేలా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 60 లక్షల మంది విద్యార్థులకు మహిళలచే యూని ఫామ్స్ కుట్టించామని, తద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వారికి కమిషన్లు అందేలా చేశామన్నారు. అదాని, అంబానీలే కాదు మహిళలు కూడా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయగలరని నిరూపిస్తున్నామన్నారు. మహిళలచే సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గోదాములు, రైస్ మిల్లులు నిర్వహించేలా చేస్తున్నామన్నారు. దుబయ్, ముంబయ్, సూరత్‌లో గాకుండా సిరిసిల్ల, చొప్పదండిలోనే నేతన్నలకు చీరల ఆర్డర్ ఇచ్చామని, అవి వచ్చే వరకు రెండు, మూడు నెలల సమయం పడుతుందన్నారు.

**ఐదేళ్లలో మహిళల ఖాతాల్లో లక్ష కోట్లు జమ**
**– వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

ఈ ఐదేళ్ల కాలంలో మహిళా సంఘాల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణా లను జమ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయన సభలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభు త్వంలో పునరుద్ధరించామని అన్నారు. పామాయిల్ పెద్దపల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి మూడేళ్లలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమల కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నా రు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**మహిళలను కోటీశ్వరులను చేస్తాం**
**– రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేస్తామని, జిల్లాలో వి-హబ్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం స్థల సేకరణ చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ సంబరాలు ఎందుకు జరుపుతున్నామంటే సంవత్సర కాలంలో మహి ళల్లో మార్పు తీసుక వచ్చామని, గత ప్రభుత్వం పదేళ్ల పాటు మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. మహిళల ఆదాయం పెంచేం దుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టీసీకి అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మహిళా సమాఖ్య లకు రుణాలు, వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ చేశారు. జిల్లాలోని మహిళా సమాఖ్యలకు కేటా యించిన 5 బస్సులను మంత్రులు ప్రారంభించారు.

**మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్**
**– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

# తెలంగాణ మహిళలు సిద్ధమా..?

తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివ ృద్ధికి పెద్దపీట వేస్తోంది. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు. అనంతరం రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా రాష్ట్రంలోని మహిళల కోసం మరో పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది.తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనే చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు ప్రకటన చేశారు. అందులో భాగంగానే మహిళలకు ఆరు గ్యారంటీల రూపంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది. ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ. 2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం.. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు.

## హస్తినలో ముగిసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్రమంత్రి సమావేశమయ్యారు. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ ఎజెండాగా ఆంధ్రప్రదేశ్.. 13 అంశాలతో తెలంగాణ ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలను కేంద్రం ముందు ఉంచాయి. ఈ సమావేశంలో ముఖ్యమంత్రులతో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు.

## రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలిపిన పవన్ కల్యాణ్

టాలీవుడ్ హీరో రవితేజకు పిత ృవియోగం కలిగిన సంగతి తెలిసిందే. రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మంగళవారం రాత్రి హైదరాబాదులో కన్నుమూశారు. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. "రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు గారు కన్నుమూశారని తెలిసి చింతించాను. రాజగోపాల్ రాజు గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణి? ప్రార్థిస్తున్నాను. రవితేజ గారికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను" అంటూ సంతాప సందేశం వెలువరించారు.

# కూలీ కోసం ఖూనీ

### నగరంలో ఇద్దరు దారుణ హత్య
### చంపేసి పారిపోయిన రౌడీషీటర్
### కూలీ డబ్బుల పంచాయితీలో వివాదం
### క్షణాల్లో నిందితుడ్ని గుర్తించిన కాప్స్
### ఎనిమిది ప్రత్యేక బ ృందాలతో గాలింపు

కూలీ డబ్బుల కోసం మొదలైన పంచాయితీ ఇద్దరి ప్రాణాలు తీసింది. వాటాల్లో తేడాలు రావడంతో పంచాయితీలో ఉన్న రౌడీషీటర్ కత్తితో వీరంగం వేశాడు. ఆ ఇద్దరిని చంపేసి అక్కడి నుంచి పారిపోయిన ఘటన విజయవాడ గవర్నరుపేటలో బుధవారం జరిగింది. విజయవాడకు చెందిన ఎన్.రాజు(35), విజయనగరానికి చెందిన జి.వెంకటరావు(38) క్యాటరింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారు. అజితసింగ్ నగర్‌కు చెందిన పెండ్యాల రాము అనే క్యాటరింగ్ మేస్త్రి వద్ద కార్మికులుగా ఉంటున్నారు. వీరిద్దరు గవర్నరుపేటలోని అన్నపూర? థియేటర్ ఎదురుగా ఉన్న డీటీ రావు వీధిలో గల సుధీర్ విహార్ భవనంలో గది అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. కొత్తపేట నైజాం గేటు ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ జమ్ము కిషోర్ 20 రోజుల క్రితం రాము వద్ద క్యాటరింగ్ పనులకు చేరాడు. రాజు, వెంకటరావుతో పాటే గవర్నరుపేటలో ఉంటున్నాడు. కొద్దిరోజుల క్రితం ఈ ముగ్గురు కలిసి క్యాటరింగ్ పనులకు వెళ్లారు. క్యాటరింగ్‌లో యజమాని ఇచ్చే వేతనం కాకుండా కార్యక్రమ నిర్వాహకులు టిప్ ఇచ్చారు. వాటిని పంచుకోవడానికి ముగ్గురు కలిసి గదిలో కూర్చున్నారు. మద్యం తాగుతూ వాటాలు వేసుకోవాలని నిర?యించుకున్నారు. ఈ పార్టీలో మేడపైన ఉండే బాషా అనే వ్యక్తితోపాటు మరో యువకుడు ఉన్నారు. మద్యం తాగుతూ డబ్బులు పంచుకునే క్రమంలో వాటాల వద్ద వ్యత్యాసాలు వచ్చాయి.

**పైకి వెళ్లి వచ్చేలోగా ఖతం** డబ్బుల పంపిణీలో తేడాలు రావడంతో రాజు, వెంకటరావు, కిషోర్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇది చినికిచినికి గాలి వానలా మారుతుండడంతో పార్టీలో ఉన్న బాషా ముగ్గురిని వారించాడు. తర్వాత అక్కడి నుంచి లేచి పైన ఉన్న గదిలోకి వెళ్లిపోయాడు. అయినా గొడవ ఆగకపోవడం, ముగ్గురు ఒకరిపై మరొకరు దాడి చేసుకునే పరిస్థితి రావడంతో అక్కడే ఉన్న మరో యువకుడు పైకి వెళ్లి బాషాకు విషయం చెప్పాడు. ఇంతలోనే రాజు, వెంకటరావుపై కిషోర్ కత్తితో దాడి చేశాడు. ఇద్దరిని ఇష్టానుసారంగా పొడవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బాషా వద్దకు వెళ్లిన యువకుడు అప్పటికే బాగా మద్యం తాగాడు. మేడ పైనుంచి కిందికి వచ్చిన ఆ యువకుడు మత్తులో ఉండడంతో గదిలో పడిపోయాడు. బాషా కిందికి వచ్చి చూసే సరికి రాజు, వెంకటరావు ప్రాణాలు కోల్పోయారు. దీంతో అతడు వెంటనే గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సమాచారం ఇచ్చాడు. పోలీసులు పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేసి ఘటనా స్థలానికి పంపారు. పెట్రోలింగ్ పోలీసులు అక్కడికి వెళ్లే సరికి కిషోర్ పారిపోతూ కనిపించాడు. అతడిని ఓ కానిస్టేబుల్ వెంటాడినా ఫలితం లేకపోయింది. ఘటనా స్థలం నుంచి ఏలూరు రోడ్డులోకి వచ్చి ఆటో ఎక్కి వెళ్లిపోయాడు. ఘటనా స్థలాన్ని అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత, దక్షిణ మండలం ఏసీపీ డి.పావన్ కుమార్ పరిశీలించారు.

**పోలీసుల అదుపులో యువకుడు** గదిలో మత్తులో ఉన్న యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు మద్యం మత్తు నుంచి బయటకు వచ్చిన తర్వాతే ఘటనకు సంబంధించిన అసలు వివరాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఏలూరు రోడ్డు వరకు ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు ఈ జంట హత్యలు చేసింది రౌడీషీటర్ కిషోర్ అని ఒక నిర్ధారణకు వచ్చారు. నగరంలో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిశీలిస్తున్నారు. అతడు ఎక్కిన ఆటోను గుర్తించారు. ఆ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, కిషోర్ ప్యాంటు జేబులో రెండు మద్యం సీసాలు, బొడ్డు వద్ద చూపుడు వేలు పరిమాణంలో ఉండే కత్తి ఉందని చెప్పినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కిషోర్ కోసం అధికారులు ఎనిమిది ప్రత్యేక బ ృందాలను నియమించారు. ఇందులో ఆరు బ ృందాలు సాంకేతికంగా దర్యాప్తు చేస్తున్నాయి. మిగిలిన రెండు బ ృందాలు కిషోర్ కోసం గాలిస్తున్నాయి.

**ఎవరు ఈ కిషోర్?** జంట హత్యల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ జమ్ముల కిషోర్ కొత్తపేటలోని వించిపేటకు సమీపాన ఉన్న నైజాంగేటు ప్రాంతంలో నివసిస్తున్నాడు. అతడిపై కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. ఒక హత్య కేసు, బైండోవర్ కేసులు వెరసి ఎనిమిది వరకు ఈ పోలీస్‌స్టేషన్‌లో ఉన్నాయి. ఆయుధాలతో దారినపోయే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడు. నైజాం గేటు వద్ద ఒక గదిని అద్దెకు తీసుకుని ఉండేవాడు.



# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయండి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్పోర్ట్ లో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్పీ కి సూచించారు. ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఓర్వకల్లు పీహెచ్సి లో కూడా సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు....అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.. లాంజ్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రోడ్డు మార్గంలో వెళ్లేందుకు వీలుగా కూడా కాన్వాయ్ లో వాహనాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు.... రోడ్డు మార్గంలో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డిటిసి శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

## జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%--%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసిందని, కావున జిల్లా వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవలసిందిగా కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రీమియం క్రింద రూ. 1250/- వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా తెలిపారు.. : 8342-00-120-01-03-001-001, ఱఙూ జశీఎవ: 2703 0802 00 %ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా,దరఖాస్తు, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను కలెక్టరేట్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా తెలిపారు వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుసూ%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.




# జులై 30, 31న డోన్ లో జరిగే సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి. సిపిఐ .



పల్లె వెలుగు నంద్యాల రూరల్. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా రెండవ మహాసభలు ఈనెల 30, 31న డోన్ లో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభ సంబంధించిన కరపత్రాలను ఈరోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు , ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ప్రజా నాయకులు ప్రకాష్ తెలిపారు . అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఆవిర్భావం నుండి దేశ స్వాతంత్రం కోసం, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం , సమరశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకుల జాతీయ ఆధునీకరణ , భూసంస్కరణ చట్టం, ఉపాధి హామీ, సమాచార హక్కు, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియ శీల పాత్ర పోషించిందని అన్నారు. దేశ సమైక్యత ,సమగ్రత, సమానత్వం , కోసం పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయినా సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదని తెలిపారు. రాష్ట్రంలో మైన్, వైన్ , ల్యాండ్, శాండ్ మాఫియా పాలక పార్టీలు ఏవైనా తన చర్యలు యథావిధిగా కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమల ఏర్పాటుపై ద్ళృష్టి సాధించడం లేదని అన్నారు. ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక, వర్గానికి వేతనాల పెంపు బకాయిల చెల్లింపు. ఉద్యోగ భద్రత , కనీస వేతన చట్టం, అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని గుర్తించాడు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పై దాటవేత వైఖరి అవలంబిస్తున్నదని ఉన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా శ్రీ ఇచ్చిన శివరామక ృష?య్య కమిటీ సిఫారసులను పరిగణము లోకి తీసుకొని అభివ ృద్ధి వికేంద్రీకరించాలని అన్ని విధాల దగాపడ్డ రాయలసీమలో తెలంగాణ తరహా ఉద్యమం తలెత్తకుండా ఉండాలంటే రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు నిధులు నికర జలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు . డోన్ లో ఈ నెల 30, 31న జరిగే సిపిఐ రెండవ మహాసభలలో చర్చించి మన జిల్లా భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటుందని అన్నారు .

## స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం. గుర్రం డేవిడ్ రాజ్



ప్రొద్దుటూరు జూలై 16 పల్లె వెలుగు ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయం సర్కిల్ నందు ద్వితీయ వార్షికోత్సవ రక్తదాన వారోత్సవాల సందర్భంగా గుర్రం డేవిడ్ రాజ్ ఉద్దేశించి మాట్లాడుతూ... రక్తదానం చేయడం వలన ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారు. అలాగే రక్తదానం వలన ఒకరి ప్రాణాన్ని మనం కాపాడిన వారం అవుతాము. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల శరీరంలో ని పాతరక్తం పోయి కొత్త రక్తం వస్తుంది దాని వలన నూతనంగా కొత్తగా కనపడతారు. రక్తదాన శిబిరంలో దాదాపుగా వంద మందికి పైన రక్తం ఇవ్వడం జరిగింది. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థలు అందరూ పాల్గొనడం జరిగింది.

## 'హిందీ భాష'పై జగన్ ఏమన్నారంటే...!

దక్షిణ భారతదేశంలో హిందీ భాషపై తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ భాషను నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదని, అయితే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంగ్లీష్ మీడియం విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

## గుర్తింపు లేకుండా నడుస్తున్న ఫ్యూచర్ ఆన్ ప్రీ స్కూల్ సీజ్ చేయాలి....

### ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఫ్యూచర్ ఆన్ ప్రీస్కూల్ యాజమాన్యం...

కడప ఇన్సూర్ది జూలై 16 పల్లె వెలుగు స్థానిక కడప నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ వీసీ రామకృష్ణ? గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, జమ్మలమడుగు పట్టణంలోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో డిగ్రీ కళాశాలకు సంబంధించిన బిల్డింగులో ఫ్యూచర్ ఆన్ ప్రీ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి గుర్తింపు లేకుండా బిల్డింగ్ ప్లానింగ్ పర్మిషన్, శానిటేషన్, ఫైర్ సేఫ్టీ ఇటువంటి పర్మిషన్లు ఏమి తీసుకోకుండా విచ్చలవిడిగా స్కూల్ పేరుతో పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసుకొని, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులు ఏర్పాటు చేసుకొని ఏసి క్యాంపస్ అని చెప్పుకుంటూ, బుక్స్ ఫీజు 5000 ,యూనిఫామ్ 1000, నర్సరీ స్కూల్ ఫీజు 40000 వేలు రాబడుతూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు, ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన కూడా ఆ యజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ఫ్యూచర్ ఆన్ ప్రీస్కూల్ పై చర్యలు తీసుకొని ఎటువంటి గుర్తింపు లేకుండా నడుపుతున్న ఈ స్కూల్ ను తక్షణమే సీజ్ చేయాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాం, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం...



## ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన ఆర్.యూ వీ.సీ వెంకట బసవ రావు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ వెంకట బసవ రావు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు...నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసిన వీ.సీ పుష్పగుచ్ఛం అందజేశారు...ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీ కి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ ద ృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ నాగరాజు హామీ ఇచ్చారు...

## బాడీ బిల్డర్ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి వారిని ఆర్థికంగా సహకరించాలి. డి వై ఎఫ్ ఐ.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక నంద్యాల డివైఎఫ్ఐ కార్యాలయంలో కడపలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రాలో పోటీలలో నంద్యాల పట్టణానికి చెందిన హుస్సేన్ భాష కి మూడో స్థానం రావడంతో హుస్సేన్ భాషను డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు కే. ప్రభాకర్ రెడ్డి మరియు నరసింహులు, మాజీ నాయకులు నరసింహ సన్మానం చేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ జిమ్ మరియు కోచ్ ఖాజావలి మరియు జిమ్ బాయ్స్ డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సాయి, అంజి, రమణ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించిన హుస్సేన్ భాషను అభినందిస్తూ అదేవిధంగా కోచింగ్ ఇచ్చిన ఐకాన్ జిమ్ మాస్టర్ ఖాజావలిని కూడా అభినందిస్తున్నామని అన్నారు. మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించడం అంటే నంద్యాల జిల్లాకు గర్వకారణమని, అదే విధంగానే గత ప్రభుత్వం డివైఎఫ్ఐ గా అనేకసార్లు వారి ద ృష్టికి తీసుకువెళ్లిన బాడీ బిల్డర్ లను ఏమాత్రం పట్టించుకోలేదు కానీ ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం అయినా వారికి అన్ని విధాలుగా సహకరించాలని, ఆర్థికంగా మరియు ప్రోత్సహించాలని, అదేవిధంగా డివైఎఫ్ఐ యూత్ యువకులను ప్రోత్సహించడంలో ముందు ఉంటుందని ఆయన అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ముస్లింలకు వెంటనే క్షమాపణచెప్పాలి .


## ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్రమంత్రి వండి సంజయ్ ముస్లింలకు వెంటనే సింహను చెప్పాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం డి యూనస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వము బండి సంజయ్ పార్టీ నుంచి మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని , ముస్లింల రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి తీసేయాలని, బిజెపి పార్టీలో కూడా చాలామంది ముస్లిం సోదరులు సేవలు చేస్తున్నారు అని తెలిపారు. మా ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా బండి సంజయ్ మాట్లాడడం చాలా దారుణమైన విషయం అని , అంతేకాకుండా బండి సంజయ్ కరీంనగర్ లో ముస్లిం సోదరులు ఎక్కువ ఉన్నారని, ముస్లిం సోదరులకు ఓట్లతో గెలిచిన బండి సంజయ్ ఇటువంటి చౌకబారిన మాటలు మాట్లాడటం రాజకీయానికి అర్థం పడుతుందని, లేకపోతే తెలంగాణలో జరిగే కౌన్సిలర్ ఎన్నికల్లో బిజెపి చిత్తు చిత్తుగా ఓడిస్తాము ఉన్నారు. ముస్లింలను బిసి ఈ నుంచి తొలగిస్తేనే బిల్లుకు మద్దతు ఇస్తామని చెప్పడం ఎంత దుర్మార్గము నువ్వు ఇక్కే ఎంత ఐక్యమంటే ఎంత ఒక్క దగ్గర పెట్టుకొని మాట్లాడు బండి సంజయ్ ముస్లింల ఓట్లతో గెలిచి మాకు వెన్నుపోటు పొడుస్తున్నావు. నువ్వు మాకు పది పర్సెంట్ కాదు రాజ్యాంగం దామాషా ప్రకారం 15% శాతం ఇవ్వాలి అని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు. ఎం. హెచ్. హుస్సేన్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులను ఘనంగా సన్మానించిన ఎన్ఎండి ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల నియోజకవర్గ గోస్పాడు, దీబగుంట్ల సొసైటీల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గోస్పాడు సొసైటీ అధ్యక్షులు వీరేంద్ర సింహా రెడ్డి , దీబగుంట్ల సొసైటీ అధ్యక్షులు సలిపెల ఓబుల్ రెడ్డి లను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు సొసైటీ అభివ ృద్ధి దిశగా కృషి చేయ్యాలని వారు తెలిపారు.



# జూలై 31 వ తేదీ లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూలై 31 వ తేదీ లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు... బుధవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సభ్యులతో జీరో పావర్టీ పి4 పాలసీ అమలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పి4 పాలసీ అమలు లో భాగంగా జిల్లాలో 64128 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఈ నెల 15 నుండి 25 వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని, గ్రామ సభల్లో ఈ బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలన చేసి, అర్హులైన వారితో తుది జాబితాను తయారు చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగా సాయం చేయడం అని అనుకోకూడదని, చదువు, ఉద్యోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేలా సరైన విధంగా మార్గదర్శనం చేసి ఆ కుటుంబాన్ని అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగం అని కలెక్టర్ తెలిపారు. మార్గదర్శులను గుర్తించేందుకు గ్రామ కమిటీలు వేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామానికి ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలన్నారు..కుటుంబ అవసరాలు, వ్యక్తిగత అవసరాలు, గ్రామ అవసరాలు ఏవైనా తోడ్పాటు అందించవచ్చని, అవసరాలను గుర్తించేందుకు నిర్వహించే సర్వేను జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గ్రామాల్లో స్థితిమంతులు గా ఉన్నవారు, బాగా చదువుకున్న వారు, ఉద్యోగులు, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులను మార్గదర్శకులుగా గుర్తించాలన్నారు.. ఇందుకోసం గ్రామానికి ఒక సచివాలయ సిబ్బందినీ ఇంచార్జి గా పెట్టాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు... ఈ అంశం పై ప్రతి రోజు సమీక్షలు నిర్వహించుకోవాలని, సచివాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించుకుని, ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అలాగే ఆర్డీఓ లు, తహసిల్దార్ లు కూడా ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు..ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్, ఇండస్ట్రీస్, డాక్టర్స్ తదితరులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

పేదలకు ఆదుకునే అవకాశం ఉన్న మంచి కార్యక్రమం అని, మానవతా కోణంలో ఆలోచించి అందరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పి 4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్పర్శ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఇండస్ట్రీస్ జిఎం జవహర్ బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ , డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి...ఎంపీ బస్తిపాటి నాగరాజు




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు... నగరంలోని తన కార్యాలయం ఆవరణంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న పర్యావరణ ధ ృక్పథానికి అనుగుణంగా భాగ్యానంద్ సొసైటీ వారు జిల్లాలో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు...మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియంత్రించవచని తెలిపారు..నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్. ప్రవీణ్ , రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామక ృష? మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆనందం సంతృప్తిని పొందాలి డిఇఓ జనార్ధన రెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 17 : ఉపాధ్యాయులు చేస్తున్న పనిలో ఆనందం సంత ృప్తిని పొందాలని ఈ బాధ్యతలను భగవంతుడిచ్చిన అదుతే అవకాశంగా భావించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన రెడ్డి అన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లెలో నీ ప్రపోజ్ కళాశాలలో జిల్లా స్థాయిలో జరుగుతున్న లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో డిఇ వో జనార్దన్ రెడ్డి బుధవారం నాడు పాల్గొనన్నా రు. ఈ సందరరేగా శిక్షణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు అందరిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు అందరూ తోటి ఉపాధ్యాయులతో మీ పిల్లలతోనూ కలిసి వారిలో ఒకరిగా ఉంటూ అన్ని పాఠశాలల కార్యక్రమాలను ముందుకు నడిపించాలని అన్నారు. పాజిటివ్ ద ృక్పథంతో ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందరరేగా శిక్షణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు అభిప్రాయలను డిఇఓ జనార్దన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఏ ఎం ఓ మాధవి లత, ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి యశోద తో పాటు ఆదర్శ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లతో పాటు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగరానికి 'న్యూ లుక్' తేవాలి





## మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్ ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .... నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది 'న్యూ లుక్' తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గ ృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివ ృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర?యాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు.అభివ ృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి 30 వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్సలలో ఉన్న సచివాలయాను ఖాళీ చేసి, వాటి పైకి తరలించడం లేదా మరోచోటికి మార్చే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయొద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి నష్టపరిహారం అందించాలని, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర?లత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్, పాల్గొన్నారు.

## తాను ఆర్.ఎం.పీ వైద్యులతోనే వైద్యం చేయించుకుంటా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..ఎంపీ బస్తిపాటి నాగరాజు






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తాను ఎలాంటి అనారోగ్యానికి గురైన ఆర్.ఎం.పీ వైద్యులతోనే వైద్యం చేయించుకుంటానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలోని శ్రీ లక్ష్మి కల్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లాల గ్రామీణ వైద్యుల మహాసభ లో మంత్రి టీజి భరత్, ఎం.ఎల్.సీ టీడి జనార్ధన్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆర్.ఎం.పి వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తుంటారన్నారు.. మెరుగైన వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవల అభినందనీయమన్నారు... గ్రామీణ వైద్యుల ఎదురుకుంటున్న సమస్యలను సీఎం ద ృష్టికి తీసుకుపోయి, సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ బాబు, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు, ఆర్.ఎం.పీ వైద్యులు పాల్గొన్నారు..





## అధికారులకు సర్పంచ్ సహకరిస్తే కదా గ్రామ సమస్యలు పరిష్కారం అయ్యేది

## మీ నీటి కష్టాలు త్వరలోనే తీరుస్తాం కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టీడీపీ నాయకులు ఉమాపతి నాయుడు

ఆదోని ప్రతినిధి, జులై 16,పల్లె వెలుగు గ్రామాలలో సమస్యల పరిష్కారం కావాలంటే అధికారులకు, సర్పంచులు సహకారం ఉండాలని, సహకారం అందించ లేకుంటే అభివ ృద్ధి ఎక్కడ సాధ్యమవుతుందని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న పెండెకల్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందరరేగా దేవేంద్రప్ప, ఉమాపతి నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అయినా త్రాగునీరు, మురుగు కాలువలు శుభ్రం వంటివి కల్పించాలంటే స్థానికంగా ఉన్న సర్పంచ్, గ్రామ అధికారులు ఐక్యతతో పని చేయాల్సి ఉందని, అలా చేయకుండా కొంతమంది సర్పంచులు గ్రామాలను ఏమాత్రం పట్టించుకోకుండా ముందుకు సాగుతున్నారు అన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. చిన్న పెండెకల్ గ్రామంలో మహిళలు అడుగుతున్న ప్రశ్నలకు స్థానికంగా ఉన్న టిడిపి నాయకులకు షాక్ తగిలిందని చెప్పవచ్చు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా పదుల సంఖ్యలో మహిళలు కార్యక్రమానికి హాజరైన నాయకులకు ప్రశ్నించడంతో అక్కడే ఉన్న నాయకులు కంగు తిన్నారు. దీంతో ఉమాపతి నాయుడు కలగజేసుకొని అక్కడే ఉన్న పంచాయతీ అధికారిని వివరాలు అడగ తనకు ఎవరు సహకరించడం లేదని జవాబు ఇవ్వడం జరిగింది. అందరి సహకారంతోనే గ్రామం అభివ ృద్ధి చెందుతుందని అక్కడున్న మహిళలకు ఉమాపతి నాయుడు చెప్పుకొచ్చారు. త్వరలోనే తాము నీటి సమస్య పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా తమ గ్రామంలో త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుందో లేదో అన్న ప్రశ్న మాత్రం అంత చిక్కని ప్రశ్నగా మిగిలిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగస్వామి నాయుడు, శ్రీరాములు, నీలకంఠప్ప, బసాపురం రామస్వామి, రంగన్న, చాగి మల్లికార్జున, స్థానిక నాయకులు మహానంది, దేవేంద్ర, పెద్ద లక్ష్మన్న, బొజ్జి రెడ్డి, గిడ్డయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధి మొగిలయ్య తో అత్యవసర సమావేశం

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ( పల్లె వెలుగు )



జులై 17 : హనుమకొండ పట్టణంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధికార ప్రతినిధి, హైకోర్టు న్యాయవాది ఎం. మొగిలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై గ్రేటర్ వరంగల్ మరియు హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీలకు సంబంధించిన సమీక్ష నిర్వహించారు. త్వరలో పెండింగ్ లో ఉన్న కమిటీలను బలమైన నాయకులతో పూర్తిచేసి ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల పాత్ర అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తగు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, విసంపల్లి నగేష్, ఉచత శ్రీకాంత్, గ్రేటర్ వరంగల్ నాయకులు కోమండ్ల శ్రీనివాస్, అవునూరి కిషోర్, రాజ్ కుమార్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి





### -అధికారులందరూ సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నందికొట్కూరు. జూలై 16 . పల్లె వెలుగు ):ఈనెల 17న నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో హంద్రీనీవా సుజల ప్రవంతి ఎత్తిపోతల పథకం పంపింగ్ స్టేషన్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జలహారతి కార్యక్రమం నిర్వహించి నీటిని విడుదల చేయనున్న సందరరేగా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను మరియు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జేసి విష? చరణ్ లతో కలిసి మల్యాల గ్రామంలోని హెలిపాడ్, నీటి పంపింగ్ స్టేషన్ జలహారతి నిర్వహించచే ప్రదేశం, సభాస్థలి మొదలగు ప్రాంతాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లు మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులందరూ సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి గారు పర్యటించే ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు ప్రజలు ముఖ్యమంత్రి గారి పర్యటనకు విచ్చేయనున్న సందరరేగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ కొరకు అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులతో సమీక్షించి తగు సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నాణ్యతకు తిలోదకాలు

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. ఆర్ అండ్ బి అధికారుల మౌనమే కారణం!



పోరుమామిళ్ల జూలై 16 పల్లె వెలుగు కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డుల నిర్మాణ పనులు నాణ్యత రహితంగా సాగుతున్నాయని ఆల్ ఇండియా మానవ హక్కుల సంఘం కార్యదర్శులు ఫణిరావు, రాఘవ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. “రోడ్డు మీద పనులు ఒక వైపు జరుగుతుంటే.. ఇంకొక వైపునే రోడ్డులో పగుళ్లు రావడం చూస్తుంటే బాధ కలుగుతోంది” అన్నారు వారు. గాంధీ బొమ్మ సెంటర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డుపనులలో ఆర్ అండ్ బి అధికారులు ఎక్కడా కనిపించకుండా కనుమరుగవుతున్నారని, వారి మౌన సమ్మతి వల్లనే కాంట్రాక్టర్లు నాణ్యతను విస్మరించి అక్రమ సంపాదన దారులవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “రోడ్డుకు అవసరమైన సిమెంట్ ను సరైన క్వాలిటీ లో వాడకుండా, మూడు రోజులు కూడా క్యూరింగ్ చేయకుండా పనులు పూర్తయినట్లు చెబుతున్నారు. కనీసం నెల రోజుల పాటు నీళ్ల పుష్కలంగా పోసి క్యూరింగ్ చేయాలి. కానీ ఇక్కడ నిర్లక్ష్యం పూర్తిగా మెలుకువ లేకుండా ఉంది” అని మండిపడ్డారు. ఈ రోడ్డుపై పలు పుణ్యక్షేత్రాలు, పోరుమామిళ్లకు వచ్చే వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ం దీనికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి, అధికారులు తక్షణమే స్పందించి నాణ్యమైన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. “కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అంతే కాదు.. ప్రజాధనం దుర్వినియోగం!” అంటూ వారు హెచ్చరించారు.

# గంగమ్మకు జల హారతి.



మహానంది, పల్లె వెలుగు మహానందిలోని అయ్యన్నగర్ తెలుగుంగా ప్రధాన కాలువలో గంగాదేవికి జల హారతి కార్యక్రమాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వెలుగోడు రిజర్వాయర్ ద్వారా విడుదల చేసిన నీటిని ఆహ్వానం పలుకుతూ గంగమ్మకు హారతి ఇచ్చి పూజలు చేశారు. రైతులకు బంగారు పంటలు పండాలని, రైతుల ఆకాంక్షాలు నెరవేరాలని గంగమ్మకు చీరే సారే ను నీటిలోనే కలిపేసి సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కాకర్ల శివ, క్రాంతి కుమార్, నల్లబోతుల మల్లికార్జున,రాముడు, సుబ్రహ్మణ్యం, రామచంద్రుడు, ఉమాదేవి, తోట కిట్టు, గుద్దేటి నాగరాజు, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం

దొర్నిపాడు జూలై 16 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న జడ్పీ పాఠశాలలో బుధవారం ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు, అందులో భాగంగా మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న కేశ్వరిఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే సందరరేగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ చిత్రలేఖనంవంటివి,నిర్వహించారు ఈ సందరరేగా హెచ్,ఎం మాట్లాడుతూ ఒకేషనల్ విద్య ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు అన్నారు, మా పాఠశాలలో విద్యార్థులు బాల్యం నుండే ఒకేషనల్ విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు ,ఇది భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయుడు ఎం,కే రాముడు హర్ష ,సాయి క ృష?, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# ముగిసిన మౌలాలి స్వామి జార్తుల వేడుకలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట వద్ద మౌలాలి స్వామి జార్తుల వేడుకలు బుధవారం ముగిసాయి. మొహరం పండుగ ముగిసిన 11వ రోజులకు మౌలాలి స్వామి జార్తుల వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.మంగళవారం రాత్రి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రాత్రి మౌలాలి స్వామి అగ్ని ప్రవేశానికి భక్తులు పాల్గొని, ఎంతో కన్నులవిందుగా ఈ వేడుకలు నిర్వహించారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి నుండి ఉదయం వరకు స్థానికులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఫతేహాలు నిర్వహించుకున్నారు. మౌలాలి స్వామి పీరు ఊరేగింపు సందరరేగా భక్తులు వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రజలందరూ కులమతాల కతీతంగా మౌలాలి స్వామి పీరు దగ్గరికి వెళ్లి, చక్కెర, టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.



# నంద్యాలలో అడ్డూ అదుపూ లేకుండా ప్లాస్టిక్ వాడకం



## ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు!

నంద్యాల ప్రతినిధి. జూలై 16 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది. నిబంధనలు ఉన్నప్పటికీ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, దీనివల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని స్పష్టమవుతోంది. టీ కోట్లలో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం.ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పట్టణంలో అత్యంత సాధారణంగా కనిపించే ద ృశ్యం టీ దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగుతున్నారు. వేడి పానీయాలు ప్లాస్టిక్‌తో కలవడం వల్ల రసాయన కాలుష్యం జరిగి, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీర? సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు కూడా దీనివల్ల రావచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. పట్టణంలో ఇన్ని అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్లాస్టిక్ గ్లాసుల వాడకాన్ని కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.పట్టించుకోని అధికారులు, కానరాని సచివాలయం సిబ్బంది.ప్లాస్టిక్ నిషేధం, నియంత్రణపై ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, నంద్యాలలో వాటి అమలు శూన్యం. మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు తనిఖీలు నిర్వహించడం గానీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం గానీ చేయడం లేదు. దీనితో వ్యాపారులు, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పర్యావరణ వినాశనానికి దారితీస్తోంది. ప్రజల్లో కొరవడిన చైతన్యం: మూగ జీవులకు మరణశాసనం ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి జరిగే నష్టంపై పట్టణ ప్రజల్లో కూడా పెద్దగా అవగాహన, చైతన్యం కనిపించడం లేదు. వాడిపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీలను



పూడ్చివేయడం, భూమిని, నీటిని కలుషితం చేయడం వంటివి జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న ఆవులు, కుక్కలు వంటి మూగ జీవులు తీవ్ర అనారోగ్యాలకు గురై మ ృత్యువాత పడుతున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతకు పెద్ద ముప్పుగా మారుతోంది.పట్టణ ప్రజలు తమ ఆరోగ్యం, భవిష్యత్ తరాల క్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం అత్యవసరం. అధికారులు కూడా తక్షణమే స్పందించి, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే నంద్యాలలో ప్లాస్టిక్ కాలుష్యం మరింత ఉధ ృతమై, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.మంచినీళ్ళ ప్యాకెట్లు ప్రజలు అధికంగా వాడి రోడ్లపై,కాల్వల్లో అధికంగా పడేస్తున్నారు.కాల్వల్లో పడవేటంవల్ల మురుగునీరు ముందుకు వెళ్లకుండా ఖాళీ అయిన నీళ్ల ప్యాకెట్లు అడ్డుపడి మున్సిపల్ సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయి. పూలు,పండ్లకు సైతం ప్లాస్టిక్ కవర్లు వాడటంతో వాటిని అవసరం అయిపోయిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు.ఇక బార్లలో సైతం ప్లాస్టిక్ గ్లాసుల్లో మద్యం సేవిస్తున్నారు.గతంలో గాజు గ్లాసులు పెట్టే వారు ప్లాస్టిక్ గ్లాసులు వాడటంవల్ల ఏ బారులో చూసినా ప్లాస్టిక్ గ్లాసులు రోజు గుట్టలు,గుట్టలు పడుతున్నాయి.గాంధీ చౌక్ ప్రాంతంలో అధికంగా ప్లాస్టిక్ హెూల్సేల్ విక్రయించే దుకాణాలు అధికంగా ఉన్నాయి.నంద్యాలనుంచి గ్రామీణ ప్రాంత వాసులు ఇక్కడినుంచే కొనుగోలు చేస్తున్నారు.కోట్లలో ప్లాస్టిక్ వ్యాపారాలు జరగడం విశేషం.ప్లాస్టిక్ వ్యాపారులకు అండగా కొందరు రాజకీయ నాయకులు ఉండడంతో ఆ దుకాణాల్లో తనికీలు చేయాలన్నా అధికారులు సాహసించరు.పొరపాటున అధికారులు దాడులు నిర్వహిస్తే యూనియన్లు, చోటా మోటా రాజకీయ నాయకులు రంగప్రవేశం చేస్తారు.ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకుందాం...భావితరాలకు ద ృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం అని అధికారులు తూ, తూ మంత్రంగా పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తారు,ఆచరణ మాత్రం శూన్యం.ప్రజల నుంచి విమర్శలు ఇటీవల రావడం,కాల్వల్లో ప్లాస్టిక్ వార్తలు అధికంగా ఉండడంతో మొక్కుబడిగా ఒకసారి ఏమో తనికీలు చేసి చేతులు దులుపుకున్నారు.మరో వైపు మున్సిపాలిటీలో ఉన్నతాధికారులు ఎవరైనా వచ్చినా షరా మామూలుగా దాడులు చేయడం చీకటి ఒప్పందాలు,హస్తవాసి బాగా గిట్టుబాటు అయితే సైలెంట్ గా ఉండడం కొన్నేళ్లుగా జరుగుతున్న తతంగం మామూలే.ఇక పెళ్ళిళ్ళ సీజన్ మొదలైంది అంటే చాలు ఏ కళ్యాణ మండపం,ఫంక్షన్ హాల్స్ వద్ద గుట్టలు,గుట్టలు దర్శనం ఇస్తాయి.మూగజీవాలు వాటిని తినడంతో ఎన్నో ఆవు రోగాల భారిన పడటం,పశు వైద్యాధికారులు ఆపరేషన్ చేస్తే వాటి కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలే బయటికి వస్తాయి.మరో వైపు వ్యాపారులు మాత్రం పూట గడవడం కోసం వ్యాపారాలు చేస్తున్నామని,ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక స్వశక్తితో వ్యాపారాలు చేస్తున్నామని పేర్కొంటున్నారు.ప్రభుత్వం,అధికారులు ప్లాస్టిక్ తయారుచేసే ఫ్యాక్టరీలు మూయిస్తే సమస్య ఉండదన్నారు.మరో వ్యాపారంపై ద ృష్టి పెడతామంటున్నారు.అధికారులు కొత్తగా వచ్చినప్పుడు ఇదంతా మాకు మామూలే అని,ఎవరికి ఎక్కడ ఏమి చూసుకోవాలి చూసుకుంటే ఇవన్నీ ఉండవని చెప్పకనే చెపుతున్నారు.ప్రజలు సైతం ప్లాస్టిక్ వాడినా ఎక్కడ పడితే అక్కడ వేయకుండా,ముఖ్యంగా ప్లాస్టిక్ గ్లాసులు,కవర్లు కాల్వల్లో వేయకుంటే ఈ సమస్య ఉండదు.అధికంగా టీ తాగితే క్యాన్సర్ భారిన పడతారు అని చెపుతున్నా టీ హెూటల్స్ లో మాత్రం నేటికీ ప్లాస్టిక్ కప్పులు వాడుతున్నారు.అధికారులు టీ హెూటల్స్,బార్లు,కళ్యాణ మండపం,ఫంక్షన్ హాల్స్ లో ప్లాస్టిక్ వాడకుండా కట్టడి చేస్తే బాగుంటుందని మేధావులు పేర్కొంటున్నారు.మరో వైపు హెూల్సేల్ ప్లాస్టిక్ దుకాణాల యజమానులు ప్రతినెల ఒక చోటా రాజకీయనాయకుడు కనుసనల్లో అధికారులను బాగా చూసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్లాస్టిక్ నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడుతారని ఆశిద్దాం.

# జులై 30 31న డోన్ లో జరిగే సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి. సిపిఐ

నంద్యాల జిల్లా:: డోన్ ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా రెండవ మహాసభలు ఈనెల 30. 31న డోన్ లో నిర్వహిస్తున్న సందరరేగా మహాసభల సంబంధించి కరపత్రాలను ఈరోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు . ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. నాయకులు ప్రకాష్. తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఆవిరావేం నుండి దేశ స్వాతంత్రం కోసం. భూమికోసం. భుక్తి కోసం. విముక్తి కోసం .సమరశీల పోరాటాలు నిర్వహించింది. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం. బ్యాంకుల జాతీయ కరణ. భూసంస్కరణ చట్టం. ఉపాధి హామీ. సమాచార హక్కు. ఆహార భద్రత చట్టం. తీసుకురావడంలో క్రియ శీల పాత్ర పోషించింది. దేశ సమైక్యత .సమగ్రత. సమానత్వం .కోసం పోరాడుతూనే ఉంటుంది.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయినా సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో మైన్. వైన్ .ల్యాండ్. శాండు మాఫియా పాలక పార్టీలు ఏవైనా తన చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమల ఏర్పాటుపై ద ృష్టి సాధించడం లేదు. ఉద్యోగ .ఉపాధ్యాయ .కార్మిక. వర్గానికి వేతనాల పెంపు బకాయిల చెల్లింపు. ఉద్యోగ భద్రత .కనీస వేతన చట్టం. అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నది .విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పై దాటవేత వైఖరి అవలంబిస్తున్నది.రాష్ట్ర విభజన సందరరేగా ఏర్పాటు అయిన శివరామక ృష?య్య కమిటీ సిఫారసులు పరిగణము లోకి తీసుకొని అభివ ృద్ధిని వికేంద్రీకరించాలని అన్ని విధాల దగాపడ్డ రాయలసీమలో తెలంగాణ తరహా ఉద్యమం తలెత్తకుండా ఉండాలంటే రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు నిధులు నికర జలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు.డోన్ లో ఈ నెల 30. 31న జరిగే సిపిఐ రెండవ మహాసభలలో చర్చించి మన జిల్లా భవిష్యత్ కార్యచరణ తీసుకుంటుందని అన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలు,వసతిగృహాల్లో మంచి భోజన వసతి కల్పించండి.





**మంచిబోజనవసతి కల్పిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు.**

**వైఎస్సార్ నగర్లోని కస్తూరిబా బాలికల వసతి గృహం తనికి.**

**వసతి గృహంకు అవసరమయ్యే ఫర్నిచర్ అందజేస్తాను.**

**జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**

నంద్యాల ప్రతినిధి:: జూలై 16 (పల్లె వెలుగు) ప్రభుత్వ పాఠశాలలు,వసతి గ ృహాల్లో నాణ్యమైన ఆహారం అందిస్తే విద్యార్థులు ఉన్నతసిఖరాలకు చేరుకుంటారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆశాభావం వ్యక్తం చేశారు.పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్లోని కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఎంఇఓ శివరాం ప్రసాద్ తో నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తనికి చేశారు.దేశవ్యాప్తంగా బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు,వసతి గ ృహాల్లో బిజెపి నేతలు తనికీలు నిర్వహిస్తున్నారు.వసతి గ ృహంలో కలియతిరిగి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినిలు భోజనం చేస్తుండడంతో వారివద్ద కింద కూర్చొని మూడు పూటల మీకు పెట్టే టిఫిన్,భోజనం బాగున్నాయా లేవ అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినిలు ఆయనతో మాట్లాడుతూ మంచి రుచికరమైన భోజనం,టిఫిన్ వేడి,వేడిగా పెడుతున్నారని,ఇంటి భోజనం మాదిరిగా ఉందని చెప్పడం విశేషం.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతాల్లో ప్రజల జీవన విధానం ఎలా ఉంది,ప్రజలు సమస్యలతో ఉన్నారా,ఆహారసమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎవరో చెప్పడం కంటే స్వయంగా చూడాలని బిజెపి నిర?యం మేరకు బిజెపి నాయకులు ప్రజల ముందుకు వెళుతున్నారని అన్నారు.సమాజంలో ఎందరో పేద వారు చదువు ,ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రధానంగా చదువుపై మక్కువతో ఉన్నవారు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్తితి తెలుసుకొని ప్రభుత్వ హాస్టల్స్,వసతి గ ృహాల్లో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.నంద్యాల పట్టణ శివారులోని కస్తూరిబా బాలికల వసతి గ ృహంలో తనికీలు సంత ృప్తి నిచ్చాయన్నారు.వసతి గ ృహంలో గదులు,వంటశాల,క్లాస్ రూమ్స్ చక్కగా ఉన్నాయన్నారు.అక్కడ చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడడంతో ప్రస్తుతానికి మాకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు.మూడు పూటల ఇచ్చే టిఫిన్,భోజనం వేడిగా ఉంటూ ఇంట్లో మాదిరి రుచిగా ఉందని చెప్పారన్నారు.విద్యార్థినులు భోజనం చేస్తుండగా వారి వద్ద క్రింద కూర్చొని సొంత అన్నలా ఆప్యాయంగా వారితో పలకరించారు.ప్రభుత్వం నిర్వహించే పాఠశాలల్లో,హాస్టల్స్,వసతి గ ృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.విద్యార్థులకు మంచిబోజనం అందిస్తే మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు,దేశానికి మంచిపేరు తీసుకొస్తారన్నారు.పిల్లలు పనులకు పోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని కోరారు.పేద విద్యార్థులు చదువులకోసం ప్రభుత్వం మరిన్ని సదుపాయాలు కల్పించడానికి సిద్ధం అన్నారు.ప్రస్తుతానికి విద్యార్థినిలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేకపోవడం గమనించానని అన్నారు.అలాగే అక్కడ పనిచేస్తున్న గురువులు కూర్చునేందుకు సరైన కుర్చీలు లేకపోవడంతో సొంత నిధులతో పర్నిచర్ అందజేస్తానని హామీ ఇచ్చారు.ఆర్థికంగా బలపడినవారు ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనలు తలా ఒక చెయ్యివేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# వసుంధర సేవలు అభినందనీయం.



మహానంది, పల్లె వెలుగు గ్రామీణ రైతన్నలకు వసుంధర సేవలు అభినందనీయమని కూటమి నేతలు పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని అయ్యన్న నగర్ వద్ద మహానంది, బుక్కాపురం, శ్రీ నగరం, అల్లినగరం గ్రామాల ఉద్యాన శాఖ సహాయ అధికారిని వసుంధరకు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.. గిరిజన కుటుంబాల్లోనూ వ్యవసాయ సాగు పై మక్కువను పెంచి మంచి పంటలు పండించేందుకు క ృషి చేశారన్నారు . పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకోవడానికి ఎంతో ఓపిక నిబద్ధత చక్కటి బాధ్యతతో తన విధి ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చారని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కాకర్ల శివ, క్రాంతి కుమార్, మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున,తోట కిట్టు సుబ్రహ్మణ్యం, జంగమ మహేష్, పెద్ద మురళి, ఉమాదేవి, పటాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలి

**రైతులు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి.**

**భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి.**




మహానంది, పల్లె వెలుగు రైతులు ప్రక ృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయడం వల్ల మానవాళి ఆరోగ్యాన్ని, పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకోవచ్చునని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలంలోని నందిపల్లి, బొల్లవరం గ్రామాల్లో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా ఏడీఏ చెన్నయ్య మాట్లాడుతూ.. రైతులు వరి పంటలో ఖర్చు తగ్గించుకొని, నికర ఆదాయం పెంచుకోవాలన్నారు.వరి పంటలో ఎకరాకు 20 కిలోల ముడి జింక్ వాడాలని, పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదన్నారు.వరి పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుట ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతులు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి రసాయనకి ఎరువుల వాడకం తగ్గించాలని తెలియజేశారు. వరి పంటలో గంధకం కలిగి ఉన్న ఎరువులను అధికముగా వాడరాదని ,నారు నాటేటప్పుడు సుడోమోనాస్ ఫ్లోర్ సెన్స్ ద్రావణంలో వరి నారు వేర్లను ముంచి నాటుట ద్వారా కలుగు ప్రయోజనంల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి .నాగేశ్వర రెడ్డి ,ఆత్మ బిటియం ఉమ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు వీఏఏ మంజుల, రైతులు పాల్గొన్నారు.

## గంగమ్మకు పూజలు చేసి దిగువకు కేసి నీళ్లు విడుదల



దొర్నిపాడు జూలై 16 పల్లె వెలుగు న్యూస్ రైతులు సకాలంలో పంటలు సాగు చేసి బంగారు పంటలుపండించుకునేందుకు అవసరమైన సాగునీటిని బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు డి,సి చైర్మన్ ఏరువ ప్రసాద్ రెడ్డి గంగమ్మకుపూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి19వలాకు వద్దకేసినీటిని దిగువ గ్రామాల రైతులకు సాగు నీరు అందేలా విడుదల చేస్తున్నట్లు డిసి చైర్మన్ ఏరువప్రసాద్ రెడ్డి తెలిపారు, ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రైతు లు పంటలు సాగు చేసుకునేందుకు సమయానికి సాగునీటిని విడుదల చేయించిరైతుల కళ్ళల్లో ఆనందం చూసిన ఎమ్మెల్యే కురైతుల తరఫున క ృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం చైర్మన్ లింగుట్ల వెంకట నాయుడు ,క ృషా?రెడ్డి, టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ముస్లింలకు వెంటనే క్షమాపణచెప్పాలి.

**ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్...**



నంద్యాల ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు) బిజెపి ప్రభుత్వము బండి సంజయ్ పార్టీ నుంచి మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి ముస్లింల రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి తీసేయాలి బిజెపి పార్టీలో కూడా చాలామంది ముస్లిం సోదరులు సేవలు చేస్తున్నారు మా ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా బండి సంజయ్ మాట్లాడడం చాలా దారుణమైన విషయం అంతేకాకుండా బండి సంజయ్ కరీంనగర్ లో ముస్లిం సోదరులు ఎక్కువ ఉన్నారు ముస్లిం సోదరులకు ఓట్లతో గెలిచిన బండి సంజయ్ ఇటువంటి చౌకబారిన మాటలు మాట్లాడటం రాజకీయానికి అడ్డం పడుతుంది లేకపోతే తెలంగాణలో జరిగే కౌన్సిలర్ ఎన్నికల్లో బిజెపి చిచ్చు చిత్తుగా ఓడిస్తాము ముస్లింలను బిసి ఈ నుంచి తొలగిస్తేనే బిల్లుకు మద్దతు ఇస్తామని చెప్పడం ఎంత దుర్మార్గము నువ్వు ఇస్తే ఎంత ఇయ్యకుంటే ఎంత ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు బండి సంజయ్ ముస్లింల ఓట్లతో గెలిచి మాకు వెన్నుపోటు పొడుస్తున్నావు నువ్వు మాకు పది పర్సెంట్ కాదు రాజ్యాంగం దామాషా ప్రకారం 15% శాతం ఇవ్వాలి అని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు. ఎం.హెచ్. హుస్సేన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు అహ్మద్ హుస్సేన్.

## పుర మిత్ర యాప్ ద్వారా సమస్యలు తెలియజేయండి.. రాష్ట మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు పుర మిత్ర యాప్ ను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. పుర మిత్ర యాప్ ద్వారా సమస్యలను ఫోటో తీసి పోస్ట్ చేయాలని.. తద్వారా అధికారులు స్పందించి వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా యాప్ లో ఉన్న విధంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. పురపాలక శాఖ పురమిత్ర యాప్ ను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందనీ, ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని స్మార్ట్ ఫోన్ తో అక్కడి సమస్య తీవ్రత తెలిసేలా ఫొటోలు తీసి అప్లోడ్ చేస్తే సిబ్బంది 24 గంటల వ్యవధిలో సమస్యను పరిశీలించేందుకు వస్తారన్నారు. తర్వాత పరిష్కరించేందుకు క ృషి చేస్తారని చెప్పారు. ప్రజలు సమస్యను తెలిపేందుకు అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని.. పారిశుధ్యం, నీటి సరఫరా, వీధిదీపాలు, ఇతర సమస్యలను ఈ యాప్ ద్వారా అధికారుల ద ృష్టికి తీసుకెళ్లొచ్చన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు.

## ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షల విలువైన రాయితీ

**సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

నంద్యాల ప్రతినిధి::, జూలై, 16 :-(పల్లె వెలుగు) ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి రాము నాయక్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు మొత్తం 96.08 లక్షలు విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోసం 116 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 94 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, వాటిలో 22 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు నిరీ?త గడువులోగా పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకం క్రింద నమోదైన దరఖాస్తులను పరిశీలించి స్టేజ్-3కి పంపడం జరిగిందన్నారు. "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" (ఒక జిల్లా ఒక ఉత్పత్తి)లో భాగంగా జిల్లాలో ఎక్కువ ప్రాముఖ్యత ఉన్న వాటిని పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ క్రింద చేపడుతున్న సర్వేను కూడా సంబంధిత అధికారులు పూర్తి చేసేలా చూడాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం శ్రీ రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, నంది డైరీ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రామలింగారెడ్డి పాల్గొన్నారు.



# మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి.కబర్థి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి దివాకర్, మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి బుధవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి మున్సిఫ్ కోర్ట్ మీదుగా అంబెడ్కర్ సర్కిల్ నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జిల్లా జడ్జి గారు మాట్లాడుతు ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుని ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ లో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్,అదనపు జిల్లా జడ్జిలు,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, శిక్షణ పొందిన మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఉమాదేవి, ఆశ బాయి మరియు న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ మరియు పోలీసులు పాల్గొన్నారు.




## పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు గ్రామం లో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట మంత్రి వర్యులు ఎన్ ఎమ్ డి. ఫరూక్ '





పొన్నూరు ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు) గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం లోని చేబ్రోలు గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీల సంక్షేమశాఖ మంత్రి ఎన్ ఎం డి. ఫరూక్ , పొన్నూరు శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. గ్రామస్థుల సమస్యలను స్వయంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.లిఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు చేబ్రోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిల సమావేశం... స్పందించిన హరీశ్ రావు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనగా, ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఈ రోజు జరిగిన సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టే మొదటి అంశమని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ, బనకచర్ల ప్రాజెక్టుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికే కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీల రిమోట్ పాలన కొనసాగుతోందని ఆయన ఆరోపించారు.

# పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తప్పనిసరి

**డిస్ట్రిక్ట్ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ సిద్ధంగా ఉంచుకోవాలి**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

నంద్యాల ప్రతినిధి::, జూలై, 16 :-(పల్లె వెలుగు) పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకొని వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు పరిశ్రమల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించారు. అందుకు ముందుగా డిస్ట్రిక్ట్ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించినప్పుడు సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జిఎం ను ఆదేశించారు. అదే విధంగా పిహెచ్సిల పరిధిలో ఎటువంటి పరిశ్రమలు ఉన్నాయి, అందులో ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారు అనే దానిపై వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఏవైనా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేదని అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పరిశ్రమల నియమ నిబంధనల మేరకు ఎన్ని నిర్వహిస్తున్నారు, అందులో పాటిస్తున్న భద్రతా ప్రమాణాల గురించి పూర్తి స్థాయిలో వివరించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై అగ్నిమాపక సిబ్బంది సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పందుల పోషణకు బస్తిపాడులో స్థలం కేటాయింపు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో పందుల బెడద నివారణకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుంది. . సోమవారం నగరపాలక కార్యాలయంలో యూఎల్‌బి స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పందుల పెంపకపుదారులు బస్తిపాడు నందు 362, 552 సర్వే నెంబర్ల నందు 4.15 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, పందులను పెంపకపుదారులు అక్కడికి తరలించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్రామాలలో లంపి స్కిన్ వ్యాధికి టీకాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 16: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఆరు గ్రామాలలో లంపి స్కిన్ వ్యాధికి పశువైద్య బృందం టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. వెలుగోడు పశువైద్య సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శిస్తూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నారు. బుధవారం సంతతులూరు, పరమటూరు, ఏకోదూరు, బి కోదూరు, కడమల కాలువ, సోమయాజుల పల్లె గ్రామాలలో లంపి స్కిన్ వ్యాధికి సంబంధించి పశువులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు అనూష, జోష్న తో పాటు వి ఎల్ వో రామాంజనేయులు, ఆహా అర్జున్, గోపాలమిత్రలు శంకర్, పీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# అలగనూరు రిజర్వాయర్ కు 32 కోట్లు విడుదల చేసి తాగునీటి సాగునీరు విడుదల చేయాలి. సిపిఐ.

**2017 నుండి నిరుపయోగం ఉన్న అలగనూరు రిజర్వాయర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని , లేనిపక్షంలో పర్యటనను అడ్డుకుంటామని సిపిఐ .**



పల్లె వెలుగు నంద్యాల. నందికొట్కూరు తాలూకా లోని అలగనూరు రిజర్వాయర్ 2017 నుండి నిరుపయోగం గా ఉన్న రిజర్వాయర్కు కు 32 కోట్లు విడుదల చేసి రిజర్వాయర్ పనులు పూర్తిచేసిన వెంటనే నందికొట్కూరు ప్రాంతానికి త్రాగునీరు, సాగునీరు విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రాంతం పోతిరెడ్డిపాడు నుండి రాయలసీమ జిల్లాలకు నీటి జలాలు ఇచ్చి ఆదుకుంటున్నాయని కానీ నందికొట్కూరు ప్రాంతానికి త్రాగునీరు సా గునీరు లేక అక్కడి ప్రజలు తీవ ఇబ్బందులకి గురవుతున్న పట్టించుకోకుండా నందికొట్కూరు ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించడం సిగ్గుచేటని అన్నారు. నందికొట్కూరు తాలూకాలోని అలగనూరు రిజర్వాయర్ దివంగతముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో ఆ ప్రాంత ప్రజలను సాగునీరు తాగునీరు కోసం అలగనూరు రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అలగనూరు రిజర్వాయర్కు గండిపడడం వల్ల ఐదు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించకపోవడం వల్ల నేడు అలగనూరు రిజర్వాయర్ దీనావస్థలో ఉన్నదని జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు 32 కోట్లు విడుదల చేస్తే రిజర్వాయర్ పనులు పూర్తయి ఆ ప్రాంత ప్రజలను తాగునీరు సాగునీరు అందుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించిన అవేమి పట్టించుకోకపోగ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిసిగ్గుగా నందికొట్కూరు ప్రాంతాన్ని రావడం విచారకరమని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వము ఆలగనూరు రిజర్వాయర్కు 32 కోట్లు విడుదల చేసి నందికొట్కూరు ప్రాంతాన్ని సందర్శించాలని, లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని పై నాయకులు హెచ్చరించారు.

## దోమల నివారణకు నూతన ప్రయోగం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దోమల నివారణకు మరొక చర్య గౌరవనీయులు కర్నూలు ఎమ్మెల్యే , రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు కాంబోసియ చేపను కర్నూలు నగరంలోని 4వ వార్డు,2వ డివిజన్,ఆరు బావుల్లో బుధవారం వదలడం జరిగింది.కాంపోసియా చేప నిలకడగా ఉన్న నీటి యందు వదలడం వల్ల అక్కడ ఉన్న వ్యాధికారక దోమల లార్వా,నాచును తినడం వల్ల ప్రకృతి సిద్ధంగా వాటిని శుభ్రం చేయడమే కాకుండా వ్యాధికారక దోమ లార్వాలను లార్వా దశలోనే అరికడుతుంది.దీని వల్ల వార్డు నందు దోమల సమస్య తాగుతుంది.కావున కేఎంసీ ఎంటమాలజీ వెంకటేశ్వర్లు,మలేరియా ఇన్స్పెక్టర్ మల్లికార్జున,4వ వార్డు ఇంచార్జి ఊట్ల రమేశ్ బాబు,డివిజనల్ ఎస్పై శివశంకర్, వార్డ్ సెక్రటరీలు జగదీష్,అమీన వారి సమక్షంలో ఈ చేపలను నాల్గవ వార్డు నందు ఆరు బావులలో వదలడం జరిగింది.

# ప్రభుత్వ ఆశయ సాధన దిశగా రాయలసీమ అభివృద్ధి చెందాలి.

పల్లె వెలుగు నంద్యాల. ప్రభుత్వ ఆశయ సాధన దిశగా రాయలసీమ అభివృద్ధి చెందాలంటే రాయలసీమకు ప్రత్యేక ఇరిగేషన్ కమీషన్ ఏర్పాటు చేసి సాగునీటి రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట లక్ష్యంతో కార్యాచరణ చేపట్టినప్పుడే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని అనేక సందరాల్లో ప్రకటించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆహ్వానిస్తోందనీ, రాష్ట్రం విడిపోయిన తదనంతరం అనేక కారణాల వల్ల రాష్ట్రం ఆర్థికమైన ఇబ్బందులు పడుతున్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులలో కేవలం హంద్రీనీవా ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి మల్యాల నుండి కుప్పం వరకు నీళ్లు అందించాలన్న లక్ష్యంతో భారీగా నిధులను కూడా విడుదల చేసి చాలా వేగవంతంగా చేపట్టిన పనుల వలన హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశిత 6 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం సాధించాలని ఆశిస్తున్నామని బొజ్జా అన్నారు. అయితే కింద పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకుంటే లక్ష్యసాధన ఆచరణ సాధ్యం కాదన్న భావన మాకు కలుగుతోందని అన్నారు.

1. ఒక టీఎంసీ నీటితో 15 వేల ఎకరాల ఆయకట్టుకు నిరందించడం. 2. ప్రధాన కాలువలతో పాటు బ్రాంచ్ కాలువలతో సహ సుమారు 700 కిలోమీటర్ల పొడవున్న హంద్రీనీవా కాల్వలలో నీటి ఆవిరి. 3. హంద్రీనీవా మొదటి దశ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు, రెండో దశ ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టి సామర్థ్యం పెంచినప్పటికీ నిర్దేశిత 40 టి ఎం సి ల నీటిని ఎత్తిపోయడానికి 120 రోజుల పైగా సమయం పట్టే స్థితి ఉండడం. 4. అనేక ఆరుతడి పంటల జీవితకాలం 70 నుండి 110 రోజుల కాలమే ఉండడం. ట (1.)ఈ సమయంలోపుగానే పంటలకు నీటిని అందించాల్సిన అవసరం ఉంటుంది. (2.)ఒక టిఎంసి నీటిని వినియోగించి 10 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడం కూడా కష్టమే అయినప్పటికీ, ఆ విధంగా అందించిన ఆరు లక్షల ఎకరాలకు సుమారు 60 టి ఎం సి నీరు కావాల్సి ఉంటుంది. ఇప్పుడు అభివృద్ధి చేస్తున్న కాలువలను పరిగణలోకి తీసుకున్నా 60 టిఎంసిల నీరు అందించడానికి సుమారు 180 రోజుల సమయం పడుతుందిఃః 5. హంద్రీనీవా ప్రాజెక్టులో ఉన్న అన్ని రిజర్వాయర్ల సామర్థ్యం మొత్తం కలిపి కేవలం 8 టిఎంసిల సామర్థ్యం ఉండడం.

6. హంద్రీనీవా మొదటి ఫేస్ లో కర్నూలు జిల్లాలో అత్యంత కీలకమైన పందికోన రిజర్వాయర్ ఇన్ లెట్ సామర్థ్యం, అవుట్ లెట్ సామర్థ్యంలో కేవలం 52 శాతమే కలిగి ఉండడం. 7. డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువ నిర్మాణం చేపట్టకపోవడం.

ఈ నేపథ్యంలో రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి సమగ్రమైన విధానాన్ని అమలుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆ దిశగా కాకుండా హడావిడిగా, అసమగ్రంగా గతంలో చేపట్టిన కార్యక్రమాల ఫలితాలు రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పడకపోగా రాయలసీమ సాగునీటి రంగాన్ని అస్తవ్యస్తం చేశాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా కృషా? జలాలపై హక్కులు పొందిన ప్రాజెక్టులు, రాష్ట్ర విభజన చట్టం ద్వారా హక్కులు పొందిన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా రాయలసీమలో ఇరవై ఒక్క లక్ష ఎకరాల ఆయకట్టుకు కృషా? జలాలు అందాల్సి వుంటే గత ప్రభుత్వాల అస్తవ్యస్త విధానాల వలన రాయలసీమలోని ప్రతి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండడం, తగిన సామర్థ్యంతో రిజర్వాయర్లు మరియు ప్రధాన కాలువలు నిర్మించికపోవడం వలన కృషా? జలాల లభ్యత ఉన్నప్పటికీ కేవలం ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు పొందగలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే రాయలసీమలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమి 90 లక్షల ఎకరాలలో సాగునీటి ప్రాజెక్టుల



ద్వారా కేవలం 8.8% ఆయకట్టుకు మాత్రమే నీళ్లు లభిస్తున్నాయి. ఇంత తక్కువ శాతం సాగునీరు లభిస్తున్న ప్రాంతం ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా కూడా లేదని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే గాకుండా తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, సిద్దేశ్వరం అలుగు తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని కార్యాచరణను సమగ్రంగా అత్యంత త్వరగా చేపట్టినప్పుడు మాత్రమే రాయలసీమను సస్యశ్యామలం అవుతుందని బొజ్జా స్పష్టం చేశారు. దీనికి ఒక ప్రత్యేక రాయలసీమ ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందనీ, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచించి యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టి రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి తోడ్పడాలని బొజ్జా చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేసారు.

## ఆదర్శ పాఠశాల లో ఘనంగా ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవ వేడుకలు



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం అగ్రికల్చరల్ , ఐటీ ట్రెయినర్స్ జ్యోతీ ప్రియా,హరి ఆధ్వర్యంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్ ,రజినీ దేవి సమక్షంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన యువత మన దేశానికీ ఒక దిక్సూచి.ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల నైపుణ్య కళలను ప్రదర్శించడం జరిగింది. ఐటీ మరియు అగ్రికల్చరర్, వృత్తి నైపుణ్య కోర్స్ ల వల్ల కలిగే అవకాశాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృత్తివిద్యాపకులు వివిధ రకాల యాక్టివిటీస్ చేశారు.ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## రసానిక ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.....

రుద్రవరం. పల్లె వెలుగు: రసాయనకి ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారులు తెలిపారు. బుధవారం రుద్రవరం మండలంలో వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందం రుద్రవరం లోని పలు పురుగుమందులు, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి మరియు విజిలెన్స్ ఎస్పై అనంతపురం జి. గోపాలుడు, ఆళ్ళగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు సి.విజయ్ శేఖర్ ,రుద్రవరం మండల వ్యవసాయ అధికారి జి. సుమతి కలిసి పలు ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలలో, గోడౌన్లలో తనిఖీ చేసి ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా రసాయనిక ఎరువులను కృత్రిమ కొరత సృష్టించినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . స్టాక్ బోర్డ్, బిల్లు బుక్స్, స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. నాణ్యమైన ఎరువులు పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్లను ఆదేశించడం జరిగినది. తప్పనిసరిగా బిల్లులు రైతులకి ఇవ్వాలని డీలర్లను ఆదేశించడమైనది.ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్ పాల్గొన్నారు.



## తెలుగు గంగా సులూయిస్ (తూములు) తెరిచిన పిసి చైర్మన్.

పల్లె వెలుగు నంద్యాల. తెలుగు గంగ సులూయిస్ (తూములు) పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి ,తెలుగు గంగ ఈఈ దశరథ రామ్ రెడ్డి. గాజులపల్లి ఆర్ఎస్ దెగ్గర ఉన్న 14వ సులూయిస్ బుధవారం చైర్మెన్ మరియూ అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా తెలుగు గంగ పిసి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సీడ్ బిల్డింగ్ కోసం తూమును తెరవడం జరిగిందని కూటమి ప్రభుత్వంలో ఒక నెల ముందే రైతులకు నీళ్లు అందిస్తున్నా ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు . రైతులు బాగుండాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం అని ఆయన ఆదేశాల మేరకు గంగమ్మకు సారే ,చీరే సమర్పించి పూజ నిర్వహించి సులూయిస్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. బనకచర్లకు నీరు వచ్చేలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కు రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు, ఈఈ దశరథ రమిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం, ఆళ్లగడ్డ ,నంద్యాల నియోజకవర్గంలోని 43,946 36 ఎకరాల ఆయకట్టుకు తెలుగంగ ద్వారా నిరందించడం జరుగుతుందని అన్నారు. తెలుగుగంగ 10 నుంచి 20 వ సులూయిస్ వరకు ఈ రోజు తెరటం జరిగిందని, ప్రతి రైతుకు చివరి ఆయకారకట్టు వరకు నీరు అందించే ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ క్రాంతికుమార్, డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ లు అశోక్ కుమార్ రెడ్డి,మహేశ్వర రెడ్డి, డి ఈ లు ఓబుల్ రెడ్డి,వేంకట రెడ్డి , సామెయిల్, ఏ ఈ లు రమేష్,కుమారి,టిసి మెంబెర్లు,రైతులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత





## నగర మేయర్ బి.వై. రామయ్య 22 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 22 తీర్మానాలు, రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇశ్రాయేలు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..**

1. 200 మంది ప్రత్యేక పారిశుధ్య కార్మికులు కాలపరిమితి మరో 5 నెలలకు పొడిగించి, అందుకు అవసరమైన రూ.1.72 కోట్లు కేటాయించారు. 2. 7వ వార్డు జెండావీధి, సున్నం వీధి ప్రాంతాల్లో సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. 3. శ్రీ బసవ కూడలి (శ్రీరామ టాకీస్ సర్కిల్) సెంట్రల్ మీడియన్ల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించారు. 4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య (గాయత్రీ ఎస్టేట్) కూడలి విస్తీర?ం తగ్గించి, అభివృద్ధి చేయుటకు రూ.25 లక్షలు కేటాయింపు. 5. 46వ వార్డు అశోక్ నగర్ పాలకొట్టాల ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.49.60 లక్షలు కేటాయింపు. 6. 49వ ఎన్.ఆర్. పేట నాయుడు అపార్ట్మెంట్ వద్ద రూ.22 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 7. తుంగభద్ర నది వద్ద ఓల్డ్ పంప్ హౌస్ నందు రూ.22.50 లక్షలతో వాహనాల గ్యారేజ్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 8. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు రూ.45 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 9. 20వ వార్డు బిటిఆర్ నగర్ నందు సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.49.00 లక్షలు మంజూరు. 10. 31వ వార్డు శరీన్ నగర్ నందు రూ.35.00 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 11. పెద్దపాడు నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 12. 29వ వార్డు సాంబశివ నగర్, పార్థసారథి నగర్ ప్రాంతాల్లో రూ.30 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 13. 22 రకాల విద్య, వైద్య సంస్థలకు సంబంధించి 12 సంవత్సరాల క్రితం పెంచిన శానిటేషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ రుసుమను పెంచుతూ ఆమోదం తెలిపారు.

14. సియన్‌జి వ్యర్థాలను ఆగస్టు 1 నుండి ఎక్కడబడితే అక్కడ పాడేయకుండా, నగరపాలక తెలిపిన ప్రైవేటు సంస్థల ద్వారా ట్రాక్టర్‌కు రూ.1,000, టిప్పర్‌కు రూ.2,000 చెల్లించి జొహరపురం సి %డ% డి రీసైక్లింగ్ ప్లాంట్‌కు తరలించుట, నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులపై రూ.1,000 నుండి రూ.25,000 జరిమానా విధించుటకు కమిషనర్‌కి అధికారాలు బదలాయింపు.

15. 40వ వార్డు సంతోష్ నగర్ నందు రూ.45 లక్షలతో సిసి రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

16. 18వ వార్డు జొహరపురం అబ్దుల్ సత్తార్ నగర్ నందు రూ.18 లక్షలతో పైప్‌లైన్, రూ.50 లక్షలతో డబ్ల్యూబియం రహదారి నిర్మాణానికి ఆమోదం.

17. 17వ వార్డు జొహరపురం తెలుగు గేరి నందు శిథిలావస్థకు చేరిన పబ్లిక్ టాయిలెట్ల పునః నిర్మాణానికి రూ.38.50 లక్షలు కేటాయింపు.

## శ్రీశైలం దేవస్థానం క్యూ అండ్ ఆర్ కు సంబంధించిన 24 ఆర్డర్ రద్దుచేసి వేలంపాట ఏర్పాటు చేయమని ఈవో కి వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



శ్రీశైలం ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు) బ్లాక్ కు సంబంధించిన 24 షాపులకు ఆర్డర్ రద్దుచేసి, వేలం పాటలు ఏర్పాటు చేయమని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కి బుధవారం అనగా, 16-07-2025, సాయంత్రం నాలుగు గంటల సమయంలో, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మరో రెండు బినామీ పేర్లతో ఉన్నటువంటి రోడ్లపై నిర్మాణం చేసిన హోటల్స్ ని కాల పరిమితి రద్దుచేసి దేవస్థానానికి లబ్ధి చేకూరే విధంగా వేలంపాట నిర?యించాలని వివరించడం జరిగింది. 27,000 దేవస్థానం రెంటు చెల్లిస్తూ, 1,50,000 కి మరొక థర్డ్ పర్సన్ కి బాడుగకి ఇవ్వడం జరిగింది.కావున వెంటనే వీటి కాలపరిమితి రద్దుచేసి వేలంపాట విధించమని కోరడం జరిగింది.అదేవిధంగా దేవస్థానం షరతులను అంగీకరించి లలితాంబికా షాపింగ్ డిప్ సిస్టంలో పాల్గొన్న వారికి, అధిక షాపుల బాడుగ విధించి ఒక సంవత్సరం మాత్రమే కాల పరిమితి షరతులతో ఇవ్వడం జరిగింది అయితే త్రిశూల్ హోటల్ వారికి ఏ విధమైతే రెంటుని తగ్గించడం జరిగిందో అదేవిధంగా లలితాంబిక షాపింగ్ కాంప్లెక్స్ లో దేవస్థానం షరతులను అంగీకరించి షాపులోనూ పొందినటువంటి వారికి 11 సంవత్సరాలు కాల పరిమితి పెంచి వారి షాపుల రెంట్ ని తగ్గించమని కోరడం జరిగింది.దేవస్థానం మార్కెట్ షాపుల విషయమై దేవస్థానంపై విరుద్ధంగా హైకోర్టు లో కేసులు వేసినటువంటి వారికి,%ు,=% బ్లాక్ లలోని 24 షాపుల వారికి ముందుగా మూడు సంవత్సరాల కాల పరిమితితో ఆర్డర్ ఇచ్చి, మూడు సంవత్సరాలు కాల పరిమితి కాకముందే ఐదు నెలల లోనే, మళ్లీ 11 సంవత్సరాల ఆర్డర్ ఇవ్వడం జరిగింది.కావున శ్రీశైల మహా క్షేత్రం దేవస్థానం వారి షరుతులను అనుసరించి, లలితాంబిక షాపుల వారికి బాడుగని తగ్గించి, 11 సంవత్సరాలు పొడిగించే విధంగా దేవస్థానం రెవెన్యూ ఉద్యోగులు సహకరించగలరని కోరడం జరిగింది.అంతిరెడ్డి అరవింద రెడ్డి. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీశైలం నంద్యాల ఆంధ్ర ప్రదేశ్.8686596596

## సోమయాజుల పల్లెలో ఎమ్మెల్యే బుడ్డా పర్యటన



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 16 : సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం సాయంత్రం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటా చిరిగిన ఎమ్మెల్యే బుడ్డా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఏడాది పాలనలో ప్రజల అభిప్రాయం మరియు పథకాల అమలులో ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను బుడ్డ అడిగి తెలుసుకున్నారు. మహిళలకు వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చడంతోపాటు, తెలుగుదేశం ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తూ ఉందని ప్రజలకు వివరించారు.

# హజ్ కమిటీ సేవలలో ఆంధ్రప్రదేశ్ కు మొదటి ర్యాంకు





## సేవలకు గుర్తింపుగా హజ్ ఇన్స్పెక్టర్లకు సన్మానం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 16 : భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హజ్ కమిటీ ఈ ఏడాది మొదటి ర్యాంకును సాధించింది. ఇందుకు ముఖ్య కారణం ఆంధ్రప్రదేశ్ కు చెందిన అన్ని రాష్ట్రాల వారి కంటే అదుతేంగా పోటీపడి విధులు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ పేరును ప్రఖ్యాతిగాంచే విధంగా సేవలు అందించారు. 2025 లో హజ్ యాత్రకు వెళ్లిన 1618 మంది యాత్రికులు రెండు రోజుల క్రితం సురక్షితంగా భారతదేశానికి వచ్చారు. హజ్ యాత్రకు వెళ్లిన వారికి సేవలు అందించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ నుండి 11 మంది ఈ ఇన్స్పెక్టర్లను ఎంపిక చేసి వారికి బొంబాయిలో మూడు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. వీరిలో నంద్యాల జిల్లాకు చెందిన జక్రియా తో పాటు, ఇమ్రాన్లు, బండి ఆత్మకూరు మండలంలో సచివాలయ ఉద్యోగులుగా పని చేస్తూ సౌదీ అరేబియాలో యాత్రికులకు సేవలు అందించేందుకు గాను అక్కడికి బయలుదేరి వెళ్లారు. సౌదీ అరేబియాలో 50 డిగ్రీల ఉష్ో?గ్రత ఉన్నప్పటికీ, సౌదీ గవర్నమెంట్ అన్ని సౌకర్యాలను యాత్రికులకు అందుబాటులో ఉంచారు. వారికి మన రాష్ట్రానికి చెందిన 11 మంది ఇన్స్పెక్టర్లు హజ్జాతకులతోనే ఉండి వారికి చిన్న అసౌకర్యం కలగకుండా సేవలు అందించారు. రెండు నెలల పాటు హజ్ యాత్రికులకు సేవలు అందించిన పిదప మన రాష్ట్రానికి సురక్షితంగా తీసుకొని వచ్చారు.

**సేవలకు గుర్తుగా ఇన్స్పెక్టర్లకు సన్మానం** హజ్ యాత్రికులకు సేవలు అందించినందుకు గుర్తింపుగా అది ఇన్స్పెక్టర్లకు విజయవాడలోని హజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి ఆత్మకూరు సచివాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ జక్రియతో పాటు, కడమల కాల్వ గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ ను సన్మానించారు. ( ప్రస్తుతం వీరి ఇరువురు వేరే మండలాలకు బదిలీ అయ్యారు ). రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ తో పాటు, ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గౌస్ పీరా తదితరులు అజయ్ ఇన్స్పెక్టర్లను సన్మానించారు. మొదటిసారి రాష్ట్రానికి చెందిన హజ్ ఇన్స్పెక్టర్లు, హజ్ యాత్రికులకు సేవలు అందించేందుకుగాను తమను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లకు ఇన్స్పెక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

**2026 హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి** 2026 హద యాత్రకు సంబంధించి ఆసక్తి గలవారు ఈనెల 31వ తేదీలోగా జిల్లాలలో ఉండే సొసైటీలకు కానీ, హజ్ కమిటీ వెబ్ సైట్లలో కానీ నమోదు చేసుకోవాలని స్టేట్ హజ్ కమిటీ వారు తెలియజేశారు.

## గడివేముల వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా దేశం సత్యనారాయణరెడ్డి..



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా బుధవారం నాడు దేశం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షులు బాధ్యతలు చేపట్టారు. చైర్ పర్సన్ గా అంబటి కత్తి శివారెడ్డి, కరిమద్దెల, పర్సన్ యుగంధర్,తిరుపాడు వీరు సహకార సంఘాలు గానికి నియామకం కావడం జరిగింది.మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రైతు సంఘాలు పార్టీ కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు, మన ప్రియతమ నాయకురాలు ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి వారి ఆశీస్సులతో సహకార సంఘం అధ్యక్షునిగా చైర్ పర్సన్స్ అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తలుగా గుర్తించి గతంలో మండల టిడిపి కన్వీనర్ గా పనిచేసిన నాకు మళ్ళీ పార్టీ గుర్తింపు ఇచ్చినందుకు ఇటు సహకార సంఘానికి రైతులకు సేవలు అందిస్తానని వ్యవసాయ సంబంధించిన రైతు సోదరులకు పార్టీలకు అతీతంగా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎందుకంటే నేను కూడా ఒక రైతు కుటుంబంలో నుంచి వచ్చిన రైతు ఉంటేనే దేశానికి వెన్నెముక లాంటివాడు అలాంటి రైతుకు మన సహకార సంఘాల ద్వారా రైతులకు సంబంధించిన వరకు ఎరువులు బలమందులు రైతులకు అందించేందుకు కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే గారికి మండల ప్రజలకు నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, వలి సాహెబ్, షఫీ,సహకార సంఘం సీఈవో ఆదినారాయణ సహకార సహచర సిబ్బంది హరి,సంగీతరావు,రామసుబ్బయ్య, రైతులుమొదలగున వారు పాల్గొన్నారు..



# గత పాలకుల హయాంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్





## ఇందిరా గాంధీ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్ ఇంటింటికీ తిరిగి ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఐదేళ్లు అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వచ్చాక గాడిలో పెడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఇందిరా గాంధీ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ప్రజలు పెన్షన్ల సమస్యలను ఎక్కువగా చెబుతున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొర్రీలు పెట్టి పెన్షన్లను కట్ చేశారని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ పార్టీ నాయకులమందరం భాగస్వాములై ఇంటింటికి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిస్తున్నట్లు చెప్పారు.

## గుండ్రేవుల పులకుర్తి ఎత్తిపోతల సాగు నీరును విడుదల చేసిన ఎమ్మెల్యే



**సి. బెళగల్ పల్లె వెలుగు జులై 16** సి బెళగల్ మండలంలో గల గుండ్రేవుల గ్రామంలో ఉన్న తుంగభద్ర నది తీరన ఉన్న పులకుర్తి ఎత్తి పోతల సాగు నీటిని విడుదల చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి. ముందుగా ఎమ్మెల్యేకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు డిసిలు మహేశ్వర రెడ్డి, ధర్మారెడ్డి, మధు సుధన్ నాయుడు, మరియు నాయుడు, నరసింహ, లక్ష్మన్న, మునెప్ప అందరు పులకుర్తి ఎత్తి పోతల పథకాన్ని స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని దిగువకు విడుదల చేశారు. డి ఈ చిదంబరం రెడ్డి మాట్లాడుతూ ఈ పథకము ద్వారా 9830 ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర శేఖర్, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, పోలకల్ అమర్, ఎంపీటీసీ ఈరన్న గౌడ్, భీమన్న, ధనుంజయ జిక్రియ భాష, దూద్ వలి, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్య ద్వారా ఉపాధి పొందవచ్చు ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 16 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పరిధిలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువత నైపుణ్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు సందరరేగా విద్యార్థులు క్విజ్ డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్స్ అక్బర్ మరియు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వీర రాఘవయ్య మాట్లాడుతూ ఒకేషనల్ విద్య ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు రాష్ట్ర ప్రభుత్వం స్కిన్ డెవలప్మెంట్ కొరకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మన పాఠశాలలో విద్యార్థులు చిన్నప్పటినుండే ఒకేషనల్ విద్య అభ్యసిస్తున్నారు ఇది భవిష్యత్తులో చాలా ఉపయోగకరమని రానున్న రోజుల్లో జనాభా పెరుగుదల వలన ఉద్యోగ అవకాశాలు ఉండవని వ ృత్తి విద్య ద్వారా స్వయంగా ఎదగవచ్చని తెలిపారు. మన పాఠశాలలో ఉన్న ఒకేషనల్ సదుపాయాలు టీచర్స్ గతంలో లేవని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అనంతరం వివిధ అంశాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు కాకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

## వేంపల్లి బీసీ బాలికల వసతి గృహం మరమ్మతులు చేయకుండా నిధులు స్వాహా చేసిన పూర్వ జిల్లా బిసి అధికారి భరత్ కుమార్ రెడ్డి, గురువిరెడ్డిలను విచారణ జరిపి సస్పెండ్ చేయాలి పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




**వేంపల్లి జులై 16 పల్లె వెలుగు** పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గ ృహంలో మరమ్మతులు చేయకపోయినప్పటికీ పూర్వపు జిల్లా బీసీ అధికారి భరత్ కుమార్ రెడ్డి,నిర్మాణ బాధ్యత అధికారి గురువిరెడ్డి లక్షలాది రూపాయలు నిధులు స్వాహా చేశారని అవినీతికి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి సస్పెండ్ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మరమ్మత్తులు కోసం ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వసతి గ ృహాలకు నిధులు విడుదల చేశారని, వేంపల్లిలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ బీసీ బాలికల వసతి గ ృహం మరమ్మతులు చేయకపోయినా కానీ, మరమ్మత్తులు చేసినట్టు పూర్వపు బీసీ జిల్లా సంక్షేమ శాఖ అధికారి భరత్ రెడ్డి మరియు వసతి గ ృహ నిర్మాణ అధికారి గురువిరెడ్డిలు ఇద్దరు కలిసి బోగస్ బిల్లులు మంజూరు చేసుకొని లక్షలాది రూపాయలు నిధులు స్వాహా చేశారన్నారు. ఈ విషయమై జూన్ 28వ తేదీ నాడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఆన్ లైన్ ద్వారా జిల్లా బిసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదన్నారు. ప్రస్తుత జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులు అవినీతి చేసిన అధికారులకే వారు వత్తాసు పలుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు,పిడియస్ యు జిల్లా నాయకులు మహేష్, దిలీప్ రెడ్డి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంగపట్నం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

### మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి.

**ముద్దనూరు జులై 16 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం లోని మంగపట్నం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముద్దనూరు డివిజన్ ఏడీ ఏ వి వెంకట సుబ్బయ్య గారు పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడి ఏ మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే ఎరువులు వాడుకోవాలి అన్నారు.పంటల బీమా ను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.రైతులకు త్వరలోనే అన్నదాత సుఖీ భవ డబ్బులు వస్తాయని తెలిపారు. ఈ కార్య క్రమములో ఏవో వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో కందులు, మినుములు,జొన్నలు,రాగి విత్తనాలు చిరుసంచుల పథకం క్రింద పంట సాగు చేసే రైతులకు ఉచితంగా అందిస్తామని తెలిపారు.ప్రధాన మంత్రి పసల్ భీమా దిగుబడి ఆధారిత పంటలు అనగా కంది,జొన్న, మినుము,ఉల్లి,పంటలకు ఈనెల 31 వ తేదీ వరకు చివరి అవకాశం ఉంది అని తెలిపారు. అలాగే వరి పంటకు ఆగస్ట్ 15 వతేది వరకు చివరి అవకాశం ఉంది అన్నారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను రైతులతో కలసి పరిశీలించి కత్తెర పురుగు నివారణ కు తగు సూచనలు సలహాలు అందించారు. ఇమామేక్టిన్ బెంజేట్ ఒక లీటరు నీటిలో 0.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి అన్నారు.అవసరం మేరకే క్రిమిసంహారక మందులు వాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష, అంజనమ్మ, గంగయ్య,ఆర్.రామ సుధ గ్రామ నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




## మహానందీశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుధవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముద్దనూరు మండలం లోని రైతులకు ఉచితంగా సోయా బీన్ విత్తనాల పంపిణీ

### ( ఎన్ ఎమ్ ఈ ఓ ఎస్) పథకం క్రింద సోయా బీన్ విత్తనాలను పంపిణి చేసిన మండల నాయకులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు




**ముద్దనూరు జులై 16 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం కె తిమ్మాపురం గ్రామంలో ని రైతు సేవా కేంద్రంలో ఉచిత సోయా బీన్ విత్తనాల పంపిణీ ని ఏడీ ఏ వి.వెంకట సుబ్బయ్య మరియు మండల నాయకులు చింతా.శివరామిరెడ్డి మరియు రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి మరియు యమ్.పి.టి.సి.మెంబర్ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా విత్తనాలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడి ఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానముతో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ -ఆయిల్ సీడ్స్ పథకం క్రింద విత్తనాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.సోయా బీన్ విత్తనాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇంచార్జి చింతా శివరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రతి రైతు లబ్ది పొందాలి అన్నారు.అనంతరం బిజెపి మండల కన్వీనర్ రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు.ప్రతి రైతుకు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రధానమంత్రి గారి ఆశయం అన్నారు.రైతులకు ఉచితంగా విత్తనాలు అందించడం చాలా సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచితంగా కంది,మినుము జొన్న ,రాగి విత్తనాలను కూడా డీ క్రిష్ యాప్ ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు.సోయా బీన్ విత్తనాలు తీసుకున్న రైతులు తప్పకుండా పంట సాగు చేసి పంట నమోదు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బి.ప్రసాద్ రెడ్డి ,యమ్ పి టి సి మెంబర్ యన్.వెంకట సుబ్బయ్య యఫ్ పి ఓ ఛైర్మెన్ పి.గురు ప్రతాప్ మరియు గ్రామ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాడీ బిల్డర్ లను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి వారిని ఆర్థికంగా సహకరించాలి: డివైఎఫ్ఐ

**నంద్యాల ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు)** స్థానిక నంద్యాల డివైఎఫ్ఐ కార్యాలయంలో కడపలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రాలో పోటీలలో నంద్యాల పట్టణానికి చెందిన హుస్సేన్ భాష కి మూడో స్థానం రావడంతో హుస్సేన్ భాషకు డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు కే. ప్రభాకర్ మరియు నరసింహులు, మాజీ నాయకులు నరసింహ సన్మానం చేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ జిమ్ మరియు కోచ్ ఖాజావలి మరియు జిమ్ బాయ్స్ డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సాయి, అంజి, రమణ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.లిఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించిన హుస్సేన్ భాషను అభినందిస్తూ అదేవిధంగా కోచింగ్ ఇచ్చిన ఐకాన్ జిమ్ మాస్టర్ ఖాజావలిని కూడా అభినందిస్తున్నామని అన్నారు. మిస్టర్ ఆంధ్రలో మూడో స్థానం సాధించడం అంటే నంద్యాల జిల్లాకు గర్వకారణమని అదే విధంగానే గత ప్రభుత్వం డివైఎఫ్ఐ గా అనేకసార్లు వారి ద ృష్టికి తీసుకువెళ్లిన బాడీ బిల్డర్ లను ఏమాత్రం పట్టించుకోలేదు కానీ ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం ఏనా వారికి అన్ని విధాలుగా సహకరించాలని ఆర్థికంగా మరియు ప్రోత్సహించాలని అదేవిధంగా డివైఎఫ్ఐ యూత్ యువకులను ప్రోత్సహించడంలో ముందు ఉంటుందని ఆయన అన్నారు.




## పారిశుద్ధ్యం పనులను తనిఖీ చేసిన: ఈఓ అశ్వని కుమార్:



**శిరివెళ్ళ :** పల్లె వెలుగు-మండల కేంద్రంలోని పలు వార్డులలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను ఈవో అశ్విని కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఆధ్వర్యంలో నూరానీపేట మహమ్మదీయ పేట దేగల పేట జండా పేట కుమ్మరిపేట తదితర కాలనీలలో డ్రైనేజీ తొలగింపు చెత్త చెదారం ఏరివేత మురికి నీటి నిలువలను నిర్మూలించుట తదితర పారిశుద్ధ్య పనులు కొనసాగుతూఉండగా ఈవో అశ్వని కుమార్ పొద్దుపొడుపుతోనే ఉదయం 6 గంటలకే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. నిర్దేశించిన పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారా లేదా అని పరిశీలించడమే కాకుండా పనులను ఆదేశిస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా ప్రభల కుండా ఉండేందుకు గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

## బదిలీపై వెళ్తున్న ఆంధ్ర ప్రగతి బ్యాంక్ మేనేజర్ కు సన్మానం..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వర్జిల్ జాన్ ఆయన బదిలీపై నంద్యాల రీజినల్ ఆఫీసులకు చీఫ్ మేనేజర్ గా వెళ్తున్న సందరరేగా సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. 2022జూన్‌లో9 తేదీన గడివేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన వర్జిల్ జాన్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంతో ఖాతాదారుల మన్ననలు పొందారుఈ సందరరేగా సహచర సిబ్బంది మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమని, పనిచేసిన చోట గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. మేనేజర్ వర్జిల్ జాన్ మాట్లాడుతూ మూడేళ్ల పాటు మన గడివేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా తోటి సిబ్బందితో కలిసి పని చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ మేనేజర్ సుస్మిత రెడ్డి,నీలిమ, శివాని, క్యాషియర్స్ దేవిక, వెంకటేశ్వర్లు, గోల్డ్ అప్రైజర్ షేక్ మహబూబ్ బాషా, మెసెంజర్ తెలుగు శ్రీనివాసులు, శ్రీకాంత్,బిజినెస్ కరస్పాండెంట్స్, మద్దిలేటి,మహమ్మద్ రఫీ, రాజేష్ బాబు,సతీష్ కుమార్, వెంకటరమణ, బజారు, మొదలగున వారు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించిన వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లె వెలుగు జులై 16** సి బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ బుధవారం మండల కార్యాలయం నందు బదిలీలలో కారణంగా కొత్తగా వచ్చినటువంటి అన్ని గ్రామ రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలతో సమావేశాన్ని నిర్వహించారు అదేవిధంగా రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలందించాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ప్రతి ఒక్కరు రోజు క్రమం తప్పకుండా విధులకు హాజర అవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో ఖరీఫ్లో సాగుతున్న పంటల గురించి మరియు పంటల బీమా కౌలు రైతుల గురించి అర్హులైన రైతులను కౌలు రైతులుగా గుర్తించి వారికి కౌలు పత్రాలను అందించాలని తెలిపారు. ఈ పంట నమోదు మరియు అన్నదాత సుఖీభవ పథకాల గురించి అన్ని విషయాలు నేరుగా అర్హులైన ప్రతి రైతుకు అందించాలని వ్యవసాయ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ తోపాటు అన్ని గ్రామ రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలు మరియు ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల గ్రామానికి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మించండి



**డోన్ ప్రతినిధి:: జులై 16 (పల్లె వెలుగు)** డోన్ మండలం లో ఉన్న ఎర్రగుంట్ల గ్రామానికి రైల్వే గేటు పడితే నరకప్రాయంగా తయారు అవుతుంది అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు, ఉరి మొత్తానికి ఓకే దారి ఉండడం వలన అదికూడా రైల్వే గేటు ఉండడం వలన ప్రస్తుతం రైల్వే డబుల్ లైన్ కూడా అయినందువలన నిత్యం రైల్వే గెట్ పడుతుంది అత్యవసర పరిస్థితి లో అంబులెన్స్ రావాలన్న పోవాలన్నా గేట్ దాటాల్సిందే ఇంత అద్వానా పరిస్థితి లో ఉన్న మరో మార్గం లేకపోవడం తో దిక్కుతోచని పరిస్థితి లో గ్రామస్తులు ఉండిపోయారు,11సంవత్సరాల సుపరిపాలన కార్యక్రమం కు బీజేపీ నాయకులు ఎర్రగుంట్ల గ్రామానికి వెళ్లగా అక్కడ గ్రామస్తులు వారి పరిస్థితి గురించి బీజేపీ నాయకులకు విన్నవించుకున్నారు, వెంటనే అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణం అయేలా చూడాలి అని కోరారు, వారు ఎంపీ ద్రుష్టి కీ, స్థానిక ఎమ్మెల్యే ద్రుష్టి కీ తీసుకెళ్తాము అని, సమస్య పరిష్కారం చూపుతాము అన్నారు, ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, హెచ్ కె హరినాయుడు, రామచంద్ర నాయుడు, ముదిరాజ్ లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఆళ్లగడ్డ పట్టణంలో ఖోఖో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 16 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఖో ఖో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రవరం ఇన్చార్జి ఎంఈఓ వీర రాఘవయ్య మాట్లాడుతూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, నేషనల్ కోచ్ కే. రాణమ్మ ఆధ్వర్యంలో తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కోకోలో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిం చినట్లు ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలోఖోఖో చక్కని శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి శేషారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల పరిధిలోని పలు క్రిమిసంహారక, ఎరువుల దుకాణాలు ఆకస్మికంగా తనిఖీలు.





## వ్యవసాయ సహాయక సంచారక అధికారులు.

**శిరివెళ్ళ: పల్లె వెలుగు**-మండలంలోని పలు క్రిమిసంహారక ఎరువుల దుకాణాలు ఆకస్మికంగా వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందం శిరివెళ్ళ మండలం లోని పలు పురుగు మందులు, ఎరువుల దుకాణాలను మరియు విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ లు చేసారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి మరియు విజిలెన్స్ ఎస్పై అనంతపురం జి. గోపాలుడు, ఆళ్ళగడ్డ వ్యవసాయ సహాయ సంచాల కులు సి.విజయ్ శేఖర్ మరియు సిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి ఈ సుధాకర్ లు కలిసి పలు విత్తన, ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాల లో మరియు గోడౌన్లలో తనిఖీ లు చేసి విత్తనా మరియు ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహ ఎరువుల షాప్ నందు మరియు శ్రీకాంత్ ట్రేడర్స్ ఎరువులను రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగ్గా లేని అమ్మకాన్ని నిలిపివేయడం జరిగినది . ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి తనిఖీ బృందం నరసింహారెడ్డి మరియు జి. గోపాలుడు మాట్లాడుతూ విత్తన చట్టం మరియు ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని దుకాణాల యందు మరియు గోడౌన్ల యందలి స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికా రులకు తెలియచేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డే ట్ చేయాలని,ఎరువులను విత్తనాలను మరియు పురుగుమందులను ఎం ఆర్ పి ధరల కంటే అధికంగా విక్రయించరాదని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాల ని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే విక్రయిం చాలని హెచ్చరించారు. మరియు నంద్యాల జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయిం చాలని హెచ్చరించడం జరిగింది.చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకో బడును అని హెచ్చరించడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీ లు ఇకముందు కూడా నిరం తరంగా కొనసాగుతాయని తెలిపారు.

## మల్లన్న భక్తులను మోసగిస్తే కఠిన చర్యలుః శ్రీశైలం వన్ టౌన్ సీ.ఐ ప్రసాద్ రావు

**పల్లె వెలుగు శ్రీశైలం..** శ్రీశైలం మహా క్షేత్రంలో సోమవారం నాడు అభిషేకాలు చేయిస్తాను అని 15 వేల రూపాయలు తీసుకున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.శ్రీశైలం కు చెందిన పవన్ అనే వ్యక్తి హైద్రాబాద్ కు చెందిన 3 ఫ్యామిలీస్ వద్ద గరాలేయ అభిషేకం చేపిస్తానని ఒక్కొక్క ఫ్యామిలీ వద్ద రూ.5000 చొప్పున మొత్తం 15000 వేల రూపాయలు డబ్బు వసూలు చేసి గరాలేయ అభిషేకం చేపించకుండా మోసం చేసాడని భక్తులు శ్రీశైలం దేవస్థానం అధికారుకు ఫిర్యాదు చేయగా సదరు మోసం గురించి శ్రీశైల దేవస్థానం %జూా% శ్రీశైలం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా భక్తులను మోసం చేసి 15000 రూ డబ్బులు తీసుకున్న పవన్ పైన చీటింగ్ కేసు నమోదు చేయబడింది భక్తులకు ముఖ్య గమనిక దర్శనం కోసం శ్రీశైలం అధికారికి వెబ్సైట్ నందు మరియు రూములు కోసం నేరుగా %జ=ా% ఆఫీసును సంప్రదించాలి. దర్శనం కోసం గాని రూములు కోసం గాని దళారులను నమ్మి మోసపోవద్దని పోలీసువారి సూచన. ఇదేవిధంగా భక్తులను ఎవరైనా మోసం చేస్తే వారిపైన కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. అని వన్ టౌన్ సిఐ ప్రసాదరావు మీడియాకు తెలిపారు.

## ఇంటి స్థలాల దరఖాస్తును ఆన్ లైన్ చెయ్యని సచివాలయాల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 16** ఎమ్మిగనూరు పట్టణంలో ఇంటి స్థలాల కొరకు దరఖాస్తులను సచివాలయాలలో ఆన్ లైన్ చేయని సచివాలయల అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి,ఈరమ్మ తెలిపారు. అనంతరం బుధవారం రోజున సిపిఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ఐ డబ్ల్యు) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వస్తే ఇంటి స్థలాలు లేని వారికి పట్టణాలలో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగిందని,ఈ హామీ మేరకు పట్టణంలో ప్రజలు ఇంటి స్థలాలకు సచివాలయాలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి వెళితే అక్కడ ఉన్న అధికారులు ఆన్ లైన్ చేసుకోకుండా ప్రజలను సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా సచివాలయ ఉద్యోగులు దరఖాస్తులు ఆన్లైన్ చేయకుండా ప్రజలను వివిధ కారణాలతో అప్లికేషన్ వేరే, సైటు లేదు,టైం అయిపోయింది,మేము కాదు,రేపు రా, ఈ పద్ధతిలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలకు సచ్చివాలయాలలో దరఖాస్తు ప్రకటించిన మరియు స్థానిక తాహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకోండి అని చెప్పిన సచివాలయ అధికారులు మాత్రం ప్రజలు తీసుకొచ్చిన ఇంటి స్థలాలు దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా వేధించడం ఎంతవరకు కరెక్ట్ అని తెలిపారు. ఇప్పటికైనా సచివాలయాల అధికారులు అలసత్వాన్ని వీడే తక్షణమే పేద ప్రజల ఇంటి స్థలాలకు ఆన్లైన్ చేయాలని లేనిపక్షంలో ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు చామండి,నాగవేణి,సరోజ, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీ ,పద్మ రేణుక,వీరమ్మ,తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్,వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్,జిల్లా పరిధిలోని సిఐలు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను నియమించాలి సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో వెంటనే డాక్టర్లను నియమించాలనీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. గతంలో చిట్యాల హాస్పిటల్లో అనేక డెలివరీ కేసులు అత్యవసర కేసులకు చికిత్స అందించేవారు. అటువంటి హాస్పిటల్ నేడు దయనీయ పరిస్థితిలో ఉందని మొత్తంగా 18 మంది డాక్టర్లు ఉండవలసిన ఆస్పత్రిలో ప్రస్తుతానికి ఆరుగురు డాక్టర్లతో తూతూ మంత్రంగా వైద్య సేవలని అందిస్తున్నారని దుయ్యబట్టారు.గైనిక్,అనస్తీసియా,పీడియాట్రిక్ డిపార్ట్మెంటులో ఇద్దరేసి డాక్టర్ల చొప్పున ఉంటూ వైద్యాన్ని అందించాల్సి ఉండగా వైద్యుల కొరత వల్ల అనేక ఎమర్జెన్సీ కేసులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు భూపాలపల్లి,పరకాల,హనుమకొండ వంటి పట్టణాలకు వెళ్లే క్రమంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.కొన్నిసార్లు సమయానికి వైద్యం అందక ప్రాణాలను సైతం కోల్పోతున్నారు.పరిస్థితి పూర్తి అధ్వానంగా మారింది.ఈ విషయాన్ని స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావట్లేదని, పేద ప్రజల ఆరోగ్యం అంటే ఆయనకు లెక్కే లేకుండా పోతుందని మండి పడ్డారు.వెంటనే జిల్లా కలెక్టర్ నిరుపేద రోగుల పరిస్థితుల దృష్ట్యా చిట్యాల హాస్పిటల్ కు పూర్తి స్థాయిలో గైనిక్,అనస్తీషియా,పీడియాట్రిక్ డాక్టర్లను నియమించాలని ఆయన కోరడం జరిగింది. లేనట్లయితే చిట్యాల హాస్పిటల్ ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్థామని ఆయన హెచ్చరించారు.

## మా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి.. డీఈవో ను కలిసిన అజిలాపూర్ గ్రామస్తులు..

**నాగర్ కర్నూల్ జూలై 16 (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం నాగర్ కర్నూల్ లో జిల్లా విద్యాధికారి రమేష్ ను కలిశారు.. అజిలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ ఏడాది నుంచి 8వ తరగతి కి అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. దీంతో విద్యాబోధన కోసం తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, హిందీ సబ్జెక్టులకు టీచర్స్ లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, వెంటనే నలుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ మేరకు డీఈవో రమేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేశమౌని పద్మ, గ్రామస్తులు సిద్ధగోని రమేష్ గౌడ్, కేశమౌని కృష?య్య గౌడ్, కొప్పు కృష?య్య, కుర్వార్ కుమార్, కొప్పుల రామస్వామి, కొప్పుల యాదయ్య,వెంకటయ్య జంగయ్య తదితరులు ఉన్నారు.



## ప్రజలకు శాపంగా మారిన రామన్నగూడెం ఏటూరు నాగారం గోదావరి కరకట్ట.



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఏటూరు నాగారం ఓడగుడం నుంచి రామన్నగూడెం రామ్ నగర్ వరకు ఏదైతే గోదావరి ప్రవాహం తోటి గ్రామానికి ఉన్న ముప్పుకు సంబంధించిన కరకట్ట 20 సంవత్సరాల కింద ఏదైతే అప్పుడు ఉన్న ప్రభుత్వం కట్టిందో ఇప్పుడు కరకట్ట తెగిపోయి ప్రమాదకరంగా ఉన్నదని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. గత మా బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో కరకట్టకు ఉన్న సమస్యలను గుర్తించి చాలా చోట్ల రివిట్మెంట్ చేయించడం జరిగింది.ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాని కోరుతున్నాము వెంటనే ఎక్కడైతే తెగిపోయే ప్రమాదం ఉన్నదో అలాఓడగుడం దగ్గర చానా చిన్నగా ఉన్న కరకట్ట అక్కడక్కడ ఇసుక మేటలు పోయడం జరిగింది ఎక్కడైతే కరకట్ట డౌన్ గా ఉన్నదో వెంటనే రిపేర్ చేయించాలని వారు కోరడం జరిగింది. అనంతరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ వారితో మాట్లాడిన లక్ష్మణ్ బాబు. జీవో ట్యూబ్ టెక్నాలజీ తోటి కొంత వర్క్ చేయిస్తున్నారు కానీ మన ఇంజనీరింగ్ వారికి ఆ సబ్జెక్ట్ అవగాహన లేదు ఈ టెక్నాలజీ అస్సాం రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తున్నారని చెబుతున్నారు కానీ వారి కాంట్రాక్టర్ తో కూడా మేము మాట్లాడడం జరిగింది కానీ ఇక్కడ ఎంతవరకు సక్సెస్ అవుతుందో చెప్పలేమని మన ఇంజనీరింగ్ చెప్పడం జరిగిందికాంగ్రెస్ ప్రభుత్వం దీని మీద పూర్తి అధ్యాయం చేసి వెంటనే పనులు ప్రారంభించాలని వారు కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సునీల్ కుమార్ , తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు , ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, దన్నపునేని కిరణ్.

## కాంగ్రెస్ విఫలంతోనే బిఆర్ఎస్ లో చేరికలు - దశరథ్ నాయక్



**కడ్తాల్ జులై 16 (పల్లె వెలుగు దినపత్రిక)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యానికి గురైందని, ప్రజా పాలన పేరుతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ తో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ నేత జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు పరిపాలనపై సరైన అవగాహన లేక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కెసిఆర్ పాలనతో పోలిస్తే రేవంత్ పాలన నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ జైపాల్ యాదవ్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి గుణపాఠం చెప్తారన్న నమ్మకం ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మక్తమాదారం గ్రామానికి చెందిన మర్ల రాజేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ పై నమ్మకంతో గులాబీ గూటికి చేరిన రాజేందర్ యాదవ్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు జలీల్ చందు సోమ్లా కిషన్ జగన్ రాజేష్ శ్రీకాంత్ లచ్చిరాం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కును లబ్ధి దారురాలి కుటుంబ సభ్యులకు అందించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంలి మాజీ ఉపసర్పంచ్ బి.నర్సింలు. ఈరోజు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన 1). కీర్తిశేషులు మల్లె కేడీ ఈశ్వరి బాయి భర్త పేరు మల్లె కేడి పెద్ద వెంకోజి గారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.,45500/- రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కును కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి ,పి అశోక్ బాబు, మాజీ ఉపసర్పంచ్ లు బీ నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష?య్య గౌడ్, వి రాజు, సయ్యద్ గౌస్, తుపాకుల పవన్, ఎండి.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన నూతన పట్టణ మైనారిటీ విభాగ అధ్యక్షులుగా ముల్లా రసూల్ ,,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 16** ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్‌లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ని, పార్టీ సీనియర్ నేత బుట్టా శివ నీలకంఠ ని మర్యాదపూర్వకంగా కలిసి, తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో, మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడతానని ముల్లా రసూల్ ఈ సందర్భంగా వెల్లడించారు. నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , పట్టణ కార్యవర్గ సభ్యులు అల్తాఫ్ , యువ నాయకులు ముల్లా హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 16** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనేగండ్ల మండలం అల్వాల గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం కూటమి ఏడాది పాలనా విజయాలను ప్రజలకు వివరించారు. పథకాలు, కార్యక్రమాలపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి గ్రామ పొలిమేర దేవత మారెమ్మ అవ్వ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం

**నందవరం పల్లె వెలుగు జూలై 16** నందవరం మండలంలో రాయచోటి గ్రామ పొలిమేర దేవత మారేమ్మ అవ్వ ఆలయం దగ్గర కొత్తగా నిర్మించిన ఆలయ ముఖ ద్వారం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. పండితులు వేద మంత్రాలతో హోమం నిర్వహించి అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మంజూరైన ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

### గతంలో కడ్తాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 కోట్లు మంజూరి

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**కడ్తాల్ జూలై16 (పల్లె వెలుగు దినపత్రిక):** ప్రజల సంక్షేమం మరియు ఆరోగ్య భద్రత కోసం గత ప్రభుత్వ హయాంలో స్థానిక మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారి సహకారంతో మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం(%ూఎజ%) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈరోజు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%ాచీ% రెడ్డి) స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్ లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో సీపీఓ గారికి %ూఎజ% ఏర్పాటు కొరకు వినతిపత్రం అందజేసి, వెంటనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరనైనది. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 66 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరి అయ్యాయని అన్నారు. ఒక కోటి 43 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టాలని గతంలో ఉత్తర్వులు వెలువడ్డప్పటికిని ఎన్నికల నియమావళితో ఆసుపత్రి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని అనుసరించి ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ప్రభుత్వం వెంటనే మంజూరి అయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య నాయకులు యాదయ్య గౌడ్, బాలకృష?,పర్వతాలు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

### గతంలో కడ్తాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 కోట్లు మంజూరి

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(బాచీ%రెడ్డి)



**కడ్తాల్ జూలై16 (పల్లె వెలుగు దినపత్రిక):** ప్రజల సంక్షేమం మరియు ఆరోగ్య భద్రత కోసం గత ప్రభుత్వ హయాంలో స్థానిక మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారి సహకారంతో మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం(%ూఎజ%) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈరోజు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%ాచీ% రెడ్డి) స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్ లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో సీపీఓ గారికి %ూఎజ% ఏర్పాటు కొరకు వినతిపత్రం అందజేసి, వెంటనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరనైనది. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 66 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరి అయ్యాయని అన్నారు. ఒక కోటి 43 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టాలని గతంలో ఉత్తర్వులు వెలువడ్డప్పటికిని ఎన్నికల నియమావళితో ఆసుపత్రి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని అనుసరించి ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ప్రభుత్వం వెంటనే మంజూరి అయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య నాయకులు యాదయ్య గౌడ్, బాలకృష?,పర్వతాలు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛసర్వేక్షన్ సర్వే నిర్వహణ



**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి, కాటారం, మహముత్తారం, మహదేవపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వఛ్ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్బిఎం కో ఆర్డినేటర్లు తెలిపారు. సర్వే నిర్వహణలో చెత్త నిర్వహణ తీరు, తరలింపు, ప్రభుత్వ సంస్థల సహకారం తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. వ్యర్థాలు. నిర్వహణ, సర్వేలో తడి, పొడి చెత్త వేరు చేయడం,ఇరుగుపొరుగు పరిశుభ్రత, ఇంటి పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటిదగ్గర శౌచాలయాలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవోలు, ఎస్బిఎం కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్





**హైదరాబాద్ జులై 16 పల్లె వెలుగు ప్రతినిధి**: నగరంలో పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీకి చిక్కారు. డీఈని బదిలీ చేసేందుకు కనకరత్నం రూ. 50వేలు డిమాండ్ చేశారు. సరిగ్గా ఆ లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఎర్రమంజిల్లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. కొన్ని రోజుల క్రితమే ఆయన పదవీ విరమణ చేయగా.. ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించింది.

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు ఖరారు





**హైదరాబాద్ జులై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. మొత్తం 566 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను ఖరారు చేసింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, వీటికి త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది.

## అన్నకు ప్రాణం పోసిన చెల్లెలు



**వరంగల్ జులై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రానికి చెందిన 11 ఏళ్ల బాలుడు కొంతకాలంగా అరుదైన అప్లాస్టిక్ అనీమియాతో బాధపడుతున్నాడు. దీనివల్ల ఎప్పటికప్పుడు రక్త మార్పిడి చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. లేదంటే మూలకణాల మార్పిడి చికిత్సతో శాశ్వతంగా సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. సోదరుడు లేదా సోదరిమణి నుంచే మూలకణాలు సేకరించి వాటితో మార్పిడి చేయాలి. ఈ నేపథ్యంలో తన అన్నను బతికించుకోవడానికి పదేళ్ల ఆ చిన్నారి తన మూలకణాలు దానం చేయడంతో వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్





**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలో అనుమతుల్లేని, అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జయశంకర్ జిల్లా ప్రజలు, తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కు 87126 58108 కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ కిరణ్ ఖరే స్పష్టం చేశారు.

## గ్రామంలో విద్యుత్ అంతరాయం ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు

### మాజీ ఎంపీటీసీ య న్నం విజేందర్ రెడ్డి



**వెల్దండ జూలై 16 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో ప్రతిరోజు రాత్రనకా పగలనకా విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీటీసీ యన్నం విజేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందరరేగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కరెంటు ఎప్పుడు వస్తాదో ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి నెలకొన్నదని విద్యుత్ అధికారుల ద ృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన పేడ చెవిన పెడుతున్నారా తప్ప సమస్యను పరిష్కరించలేకపోతున్నారు వ్యవసాయం చేసుకునే రైతు పొలాల దగ్గరికి వెళ్లి కరెంటు కోసం ఎదురుచూసే పరిస్థితి దాపురించింది ఇంటి అవసరాల కోసం వాడుకునే విద్యుత్తు ప్రతిరోజు పోతు వస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పరిస్థితి ఇలానే ఉంటే రైతులు ప్రజలతో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడిస్తామని ప్రభుత్వము విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించాలని అన్నారు

## రవి హత్య కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్



**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** ఉమ్మడి రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని బొగ్గులోని వెంకటేశ్వర స్వామి జాతర సమీపంలో ఈ నెల 10న జరిగిన హత్య కేసు మిస్టరీ వీడింది. పోలీసులు పక్క ఆధారాలతో కేవలం ఐదు రోజులలోనే కేసును చేదించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. బుధవారం రేగొండ పోలీస్ స్టేషన్ లో సిఐ మలేష్ యాదవ్ ఎస్ఐ సందీప్ కుమార్లతో కలిసి డిఎస్పి సంపత్రావు విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. మ ృతుడు రవి తన తల్లి రేణుకతో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఆమెను శారీరకంగా హింసిస్తున్నాడని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతోనే ఈ హత్యకు పథకం పన్నారని డిఎస్పి వివరించారు. భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన రేణుక అనే మహిళతో రవి అక్రమ సంబంధం పెట్టుకొని జీవిస్తున్నాడు. కొంతకాలంగా రేణుకను అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను రవి వేధించడం,శారీరకంగా హింసించడం చేస్తుండేవాడు. ఈ విషయంపై పలుమార్లు గ్రామ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. అయినప్పటికీ రవి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో రేణుక ఆమె కొడుకు శ్రీధర్ కొంపల్లి గ్రామానికి చెందిన శ్రీ పాలు ముగ్గురు కలిసి రవిని హత్య చేయాలని పథకం పన్నారు. ఈ పథకంలో భాగంగా శ్రీధర్ హనుమకొండకు చెందిన బొమ్మకంటి ఉదయ్ చందర్ తన బంధువులైన సందీప్,సురేష్ లను సంప్రదించి రవిని హత్య చేసేందుకు హన్మకొండలో సురేష్ కు చెందిన కారును అద్దెకు తీసుకొని హత్య చేయడానికి తిరుమలగిరి గ్రామ శివారులోని బుక్ లోని వెంకటేశ్వర స్వామి గుట్టలను ఎంచుకొని అక్కడి స్థలంలో రెక్కీ చేశారు. పథకం ప్రకారం పాతపల్లి శ్రీధర్ కొంపెల్లి రేణుక బొమ్మ కంటి ఉదయ్ పసుల సందీప్ ములుగురి నరేష్ కాయిత శ్రీ పాల్ ఈ ఆరుగురు కలిసి రవిని కారులో ఎక్కించుకొని అతని మొదటి భార్య కొడుక్కి ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించారు. కొంపెల్లి శివారులోని ఆయన పాక వద్ద మద్యం సేవించి నిందితులు తాగినట్టు నటిస్తూ అర్ధరాత్రి తిరుమలగిరి గుగులోని గుట్ట వద్ద రవిని తాడుతో ఉరివేసి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. అనంతరం శవాన్ని చెట్ల పొదల్లో విసిరేసి రవి జేబులో నుంచి 20,000 తీసుకెళ్లారు. రవి హత్య అనంతరం మొదటి భార్య బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు అనుమకొండలో తలదాచుకున్నారు. బుధవారం రేగొండ ఎస్సై సందీప్ కుమార్ సిబ్బందితో కలిసి చెక్పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ రేగొండ ఎస్సై సందీప్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరం :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో టీబీని వ్యాధిని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, సింగరేణి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు. జిల్లాలో టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతోపాటు ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1695 మందికి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. జూన్ 9 జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల్లో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయాల్సి ఉన్నదని, ఐదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్ రే కేంద్రాలున్నాయని, వీటి వల్ల నిరీ?త వ్యవధిలో పరీక్షలు పూర్తి చేయలేకపోతున్నామని కాబట్టి ప్రయివేటు వైద్యులు, ఎక్స్ రే కేంద్రాల నిర్వాహకులు సహకారం అందించాలని సూచించారు. టీబీ వ్యాధి గ్రస్థులను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీబీ నిర్ధారణలో ఎక్స్ రే, నాట్ పరీక్షలు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే గుర్తించిన కేసులను డిజిటల్ నిక్షేపణ యాప్ లో నమోదు చేయాలని, వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించే లక్ష్యంతో నిక్షయ పోషణ యోజనకు మద్దతు ఇవ్వాలని వైద్యులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ సోకిన వ్యక్తులను గుర్తించిన వారి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల సమాచారం మేరకు రోగి నివసించే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధి వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర్లు, ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీదేవి, డా ఉమారాణి, ఐఎంఎ ప్రెసిడెంట్ డా కిరణ్ కుమార్, సింగరేణి సూపరింటెండెంట్ డా గోపి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, డెమో శ్రీదేవి, ఎక్స్ రే యూనిట్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



**వరంగల్ జులై 16 పల్లె వెలుగు ప్రతినిధి**: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ?ంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు,మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్కుమార్, లవణ్కుమార్, శివ పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుని కలిసిన బిజెపి పార్టీ నాయకులు



**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు ని బుధవారం తలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఇమ్మడి మహేష్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా దమ్మాయిగూడ



**కళ్ళు మూసుకున్న కమిషనర్, టీపిఓ**
**అసలు టౌన్ ప్లానింగ్ విభాగం పని చేస్తుందా ?**
**అంతా మామూళ్ల మయమేనా !**
**అధికారుల ఆదాయం ఫుల్, మున్సిపల్ ఆదాయం నిల్**
**అధికార పార్టీ షాడో నాయకుడి అండతో అధికారులు ఆడిందే ఆట పాడిందే పాట !**
**ప్రతిపక్ష పార్టీ నాయకుల మౌనం ఎందుకు ?**

జూన్ 16 పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నిర్మాణాలు చేసుకోవాలంటే అధికారులను కలిసి అందిన కాడికి ఇస్తే చాలు ఏదైనా నిర్మించుకోవచ్చు అన్నట్టుగా పరిస్థితులు తయారయ్యాయి. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలే ఇందుకు సాక్షాలుగా నిలబడుతున్నాయి. అహ్మద్ గూడ సర్వే నంబర్ 20లో అనుమతులు లేకుండా అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడి నిర్మాణం, కుందన్ పల్లి సర్వే నెంబర్ 139 లలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలు, చీర్యాల్ గ్రామంలో విచ్చలవిడిగా వెలుస్తున్న కమర్షియల్ నిర్మాణాలు అధికారుల అవినీతికి దర్పణం పడుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఒక షాడో నాయకుడి అండతో మున్సిపల్ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల జోలికి వెళితే.. తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మౌనం వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**ఫిర్యాదులు చేసినా చర్యలు ఉండవు :** దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసినా కూడా తెలిసి పట్టించుకోకపోవడం చూస్తుంటే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని రక్షించాల్సిన అధికారులు, తమ అక్రమ సంపదను పెంచుకుంటున్నారు.

**ఏసీబీ ద ృష్టి సారించాలి :** దమ్మాయిగూడ మున్సిపల్ అధికారుల అవినీతిపై మరోసారి ఏసీబీ అధికారులు ద ృష్టి సారించాలని, అధికారుల ఆస్తులపై ప్రభుత్వం విచారణ జరిపిస్తే అవినీతి అధికారుల బాగోతం బయటపడుతుందని స్థానికులు బాహాటంగానే తమ భావాలను వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, సిడిఎంఏ అధికారులు దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై ద ృష్టి సారించి, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని దమ్మాయిగూడ వాసులు కోరుతున్నారు.





## ఇజ్రాయెల్ పై మరోసారి నిప్పులు చెరిగిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ మరోసారి ఇజ్రాయెల్ పై నిప్పులు చెరిగారు. అమెరికా చెప్పుచేతల్లో నడిచే దేశం ఇజ్రాయెల్ అని విమర్శించారు. ఇజ్రాయెల్ ను క్యాన్సర్ కణితితో పోల్చిన ఖమేనీ... అమెరికా నేరాల్లో ఇజ్రాయెల్ భాగస్వామి అని ఆరోపించారు. ఆయన అంతకంటే తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. ఇజ్రాయెల్ ను 'అమెరికా పెంపుడు కుక్క' అని అభివరి?ంచారు. కనీసం ఆ దేశానికి సొంత అస్తిత్వం కూడా లేదని దెప్పిపొడిచారు. పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా దాడులు కొనసాగిస్తే దానికి మరిన్ని పెద్ద దెబ్బలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ ను అమెరికానే ప్రోత్సహిస్తోందని, ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఖమేనీ అన్నారు. ఇక, ఇజ్రాయెల్ తో తాము గొప్పగా పోరాడామని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ ఎప్పుడు దాడి చేసినా తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఈసారి జగన్ ను టార్గెట్ చేసిన జేసీ ప్రభాకర్ రెడ్డి!

కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకపోడంపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలకు టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దారెడ్డి తన ఇంటిపైకి వచ్చాడని ఆరోపించారు. మీ తాత పెద్ద ఫ్యాక్షనిస్ట్ కదా... ఆయన కూడా ఎప్పుడూ ఇలా ప్రత్యర్థుల ఇళ్లలోకి వెళ్లలేదే అని జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీ తాత చనిపోయిన రోజున మధ్యాహ్నం వరకు పరిస్థితి బాగానే ఉంది... కానీ ఇదే కేతిరెడ్డి కుటుంబం పులివెందుల వెళ్లి బీఎన్ రెడ్డి ఇంటిని తగలబెట్టారు... నీకు తెలియకపోతే మీ అమ్మని అడుగు జగన్ రెడ్డీ అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డిని సొంత ఇంటికి వెళ్లనివ్వరా అంటున్నావు... అసలు కేతిరెడ్డికి సొంత ఇల్లు ఉందా... అది మున్సిపాలిటీ స్థలం ఆక్రమించి కట్టుకున్న ఇల్లు అని ఆరోపించారు. ఎవరేమైనా అనుకోండి... కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానిచ్చేది లేదు... అతడి విషయంలో ఎంతదూరమైన వెళతాం... ఒక వేళ పెద్దారెడ్డి తాడిపత్రిలోకి ప్రవేశిస్తే ప్రజలే తిప్పికొడతారు అని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిల సమావేశం... స్పందించిన హరీశ్ రావు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనగా, ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఈ రోజు జరిగిన సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టే మొదటి అంశమని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ, బనకచర్ల ప్రాజెక్టుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికే కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీల రిమోట్ పాలన కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఈ రోజు సమావేశం అనంతరం కమిటీ నిర?యానికి రేవంత్ రెడ్డి అంగీకరించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. బనకచర్లపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడమే తప్పని, ముఖ్యమంత్రి పాల్గొనడం మరో తప్పని హరీశ్ రావు అన్నారు. నాలుగు కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ ముఖ్యమంత్రి మరణ శాసనం రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పీ4 కార్యక్రమం రాష్టంలోనే మన ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా

# ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి

**పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులు నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సులు ప్రతి గ్రామంలోను అధికారులు నిర్వహించాలి**
**నిరుపేద వర్గాలను ఆదుకు నేందుకు జిల్లాలోని స్థితి మంతులు స్వఛరేదంగా ముందుకు రావాలి**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరుచీఫ్ బ్యూరో,జూలై 16: పల్లె వెలుగు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులు గుర్తింపు,బంగారు కుటుంబాలు అనుసంధానం అంశంపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,యంపిడివోలు,పీ4 సర్వే విజన్ టీమ్ సభ్యులతో శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీ4, బంగారు కుటుంబాలుపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, అందుకు అనుగుణంగా సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలని అన్నారు.పీ4 కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో లాంఛనంగా ప్రారంభించియున్నారని, లక్ష్యాలు సాధించి రాష్ట్రానికే ఏలూరు జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని అన్నారు.జిల్లాలో 547 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి, శాసనసభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అన్నారు.సర్వేలు జరపాలని అలాగే గ్రామ సభలు నిర్వహించి,పూర్తి వివరాలు యాప్ లో అప్లోడు చేసి పూర్తి స్థాయి నివేదికలు జిల్లా కార్యాలయంకు పంపాలని అన్నారు.ఆగస్టు 15 నాటికి లక్ష్యాలను నూటికి నూరుశాతం పూర్తి చేయాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ ఒక ఛాలెంజ్ గా తీసుకుని మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో ఉన్న పారిశ్రామిక వేత్తలు,వ్యాపార వేత్తలు, కాంట్రాక్టర్లు,సొసైటీలు,చారిటబుల్ ట్రస్టులు,ఉన్నత వర్గాలువారు,ధనిక ఉద్యోగులు,యన్ఆర్ఐ లు గుర్తించి వారిని కలిసి పీ4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వారికి తెలియజేసి మార్గదర్శకులుగా నమోదు అయ్యేలా వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఏ విధంగా పేదవర్గాలకు సహాయ పడవచ్చునో వారికి అవగాహన కల్పించి సమాజ సేవలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మార్గదర్శి వారి స్థితిని బట్టి ఒక కుటుంబాన్ని గాని,వార్డును గాని, గ్రామాన్ని గాని దత్తత తీసుకోవచ్చునని అన్నారు. బంగారు కుటుంబాలు అవసరాలను బట్టి వారికి చేయూతనివ్వడం ద్వారా సమాజంలో పేదవారు ఆర్థికంగా బలపడతారనే రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని మార్గదర్శులకు తెలియజేయ్యాలని అన్నారు. మార్గదర్శకులు బంగారు కుటుంబాలకు చేయూత గాని, నైపుణ్యాభివ ృద్ధి గాని, పేద కుటుంబాలవారు ఏ విధంగా ఉన్నత స్థానానికి ఏదగగలరో సంబంధిత ఏ సహాయమైనా చేయవచ్చన్నారు. బంగారు కుటుంబాల దత్తత తీసుకున్న మార్గదర్శకులు వివరాలను సోషల్ మీడియాలో పొందుపరిస్తే వారిని గౌరవించుకున్న వారమవుతామని, మిగతావారికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమం విజయవంతం చేయ్యాలని,దాత ృత్వంలో,సేవా భావంలో మన జిల్లా, రాష్ట్రంలోనే ముందుండే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కోరారు. ఈ కార్యక్రమంలో సిపివో సి.హెచ్.వాసుదేవరావు, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, యంపిడివోలు, పీ4 సర్వే విజన్ టీమ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టం వచ్చినట్టు యాంటీబయోటిక్ మందులు వాడితే జరిగేది ఇదే!

ఇది పాత సమస్యే అయినా, ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. దీన్ని యాంటీబయోటిక్ నిరోధకత (%ూత్ఱఎఱశీఱష =వంఱర్ఝఅషవ%) అని పిలుస్తారు. గతంలో సులభంగా నయమయ్యే వ్యాధులు కూడా ఈ సమస్య వల్ల ఇప్పుడు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం, ఈ సమస్య ప్రపంచమంతటా వేగంగా పెరుగుతోంది.

**యాంటీబయోటిక్ నిరోధకత అంటే ఏమిటి?** మనం జబ్బులు నయం చేయడానికి వాడే యాంటీబయోటిక్ మందులు బ్యాక్టీరియాపై పనిచేయకపోవడమే యాంటీబయోటిక్ నిరోధకత. కొన్ని రకాల బ్యాక్టీరియాలు మందులను ఎదిరించే శక్తిని పెంచుకుంటాయి. దీని వల్ల సాధారణ జబ్బులు కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా టైఫాయిడ్ వంటి వ్యాధులు కూడా మందులకు లొంగని మొండిఘటంలా మారిపోతాయి.

**ఈ సమస్య ఎందుకు వస్తోంది?**మందులను ఎక్కువగా వాడటం: అవసరం లేనప్పుడు కూడా యాంటీబయోటిక్‌లను వాడటం.తప్పుగా వాడటం: డాక్టర్ సలహా లేకుండా మందులు తీసుకోవడం.చికిత్స పూర్తి చేయకపోవడం: మందుల కోర్సును అర్ధాంతరంగా ఆపేయడం.ఈ కారణాల వల్ల బ్యాక్టీరియా బలంగా మారి, మందులను ఎదిరించగలుగుతున్నాయి.

**ఈ సమస్య ఎంత ప్రమాదకరం?** ఈ మొండి బ్యాక్టీరియాల వల్ల ఆసుపత్రుల్లో చికిత్సలు కష్టతరంగా మారుతున్నాయి. శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు వంటివి కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) హెచ్చరిక ప్రకారం, ఈ సమస్య వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది మరణిస్తున్నారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది.

**ఈ సమస్యను ఎలా అడ్డుకోవచ్చు?** డాక్టర్ సలహా తీసుకోవడం: యాంటీబయోటిక్‌లను డాక్టర్ చెప్పినట్లే వాడాలి.పరిశుభ్రత పాటించడం: చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారం సరిగ్గా వండుకోవడం వంటివి ఇనొక్షన్‌లను తగ్గిస్తాయి. కొత్త మందుల కోసం పరిశోధన: కొత్త రకాల యాంటీబయోటిక్‌లను తయారు చేయడానికి పరిశోధనలు చేయాలి.

అవగాహన పెంచడం: ప్రజలకు ఈ సమస్య గురించి తెలియజేయడం. యాంటీబయోటిక్ నిరోధకత అనేది మనందరినీ ప్రభావితం చేసే సమస్య. దీన్ని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలి. డాక్టర్లు, ప్రభుత్వాలు, పరిశోధకులు, సామాన్య ప్రజలు కలిసి పనిచేస్తేనే ఈ ప్రమాదాన్ని తగ్గించగలం.

## ఎక్స్ సీ60 కారుకు ఫేస్ లిఫ్ట్ వెర్షన్ తీసుకువస్తున్న వోల్వో

వోల్వో తమ 2025 %శజ%60 ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను భారతదేశంలో ఆగస్టు 1, 2025న అధికారికంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మోడల్‌ను గతంలో ఫిబ్రవరిలో ఆవిష్కరించినా, విడుదల వాయిదా పడింది. వోల్వో %శజ%60, 2008లో మార్కెట్‌లోకి వచ్చినప్పటి నుండి 2.7 మిలియన్లకు పైగా యూనిట్లతో బ్రాండ్ యొక్క అత్యధికంగా అమ్ముడైన మోడల్‌గా నిలిచింది.

**కొత్త డిజైన్ మరియు మెరుగైన అంతర్గత సౌకర్యాలు** కొత్త 2025 %శజ%60 బయటి రూపంలో కొన్ని మార్పులను చూడవచ్చు. ఇందులో కొత్తగా డిజైన్ చేసిన గ్రిల్, మెరుగైన ఎయిర్ వెంట్స్, స్మోక్డ్ టెయిల్ ల్యాంప్‌లు మరియు సరికొత్త అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. కారు యొక్క మొత్తం రూపాన్ని అలాగే ఉంచుతూ, అడ్వాన్స్ డ్ టచ్ ఇచ్చారు.కారు లోపల, పెద్ద 11.6 అంగుళాల ఫ్రీస్టాండింగ్ ఇనోటైన్‌మెంట్ స్క్రీన్ ప్రధాన ఆకర్షణ. ఇది క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ కాక్‌పిట్ ప్లాట్‌ఫామ్ ప్రాసెసర్‌తో నడుస్తుంది, ఇది మెరుగైన చిత్ర నాణ్యతను మరియు వేగవంతమైన పనితీరును అందిస్తుంది. ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లతో పాటు, గూగుల్ బిల్ట్-ఇన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. క్యాబిన్‌లో కొత్త అప్ హెూల్‌స్టరీ, వెంటిలేటెడ్ నప్పా లెదర్ సీట్లు, క్రిస్టల్ గేర్ షిఫ్ట్, టైలర్డ్ డాష్‌బోర్డ్, 4-జోన్ క్లైమేట్ కంట్రోల్ మరియు పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఉన్నాయి. బోవర్స్ అండ్ విల్కిన్స్ హై ఫిడిలిటీ ఆడియో సిస్టమ్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటుంది.

**శక్తివంతమైన ఇంజిన్ ఎంపికలు** 2025 వోల్వో %శజ%60 రెండు ఇంజిన్ ఎంపికలతో వస్తుందని అంచనా: %దీ%5 మైల్డ్-హైబ్రిడ్: 2.0-లీటర్ టర్బోచార్జ్డ్ ఫోర్-సిలిండర్ ఇంజిన్ 48-వోల్ట్ బ్యాటరీ సిస్టమ్‌తో జతచేయబడి, 247 హార్స్‌పవర్ మరియు 360 %చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ఆల్-వీల్ డ్రైవ్‌తో వస్తుంది. 8 ప్లగ్-ఇన్ హైబ్రిడ్: 2.0-లీటర్ టర్బోచార్జ్డ్ ఇంజిన్‌తో పాటు శక్తివంతమైన బ్యాటరీ సిస్టమ్ 455 హార్స్‌పవర్ మరియు 523 పౌండ్-ఫీట్ టార్క్‌ను అందిస్తుంది. ఇది కేవలం 4.5 సెకన్లలో 0 నుండి 100 కి.మీ/గం వేగాన్ని అందుకుంటుంది మరియు 35 మైళ్ల వరకు ఆల్-ఎలక్ట్రిక్ రేంజ్‌ను కలిగి ఉంటుంది.

# అతిసార వ్యాధి బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు

# వైద్యుల సూచనలను తప్పనిసరిగా ఆచరించాలి



**అతి సార వ్యాధి లక్షణాలు కనబడితే తక్షణమే సమీప ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

బీమవరం చీఫ్ బ్యూరో జులై 26 పల్లె వెలుగు బుధవారం జిల్లా కలెక్టరేట్ వశిష‘ సమావేశమందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అతిసారా వ్యాధి నివారణ ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ అతిసారా వ్యాధిబారిన పడకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వైద్యులు సూచించిన జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమం జూన్ 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి పీహెచ్ సి పరిధిలో వైద్య సిబ్బంది ఇంటింటికి ఒఆర్ఎస్, జింక్ టాబ్లెట్ అందజేస్తున్నారన్నారు. పిల్లలు తల్లి పాలు తాగకపోవడం, తరుచుగా మల విసర్జన చేయడం, అరిచేతులు మరియు అరికాలు పసుపు పచ్చగా ఉండడం, ప్రతిదీ వాంతి చేసుకోవడం, తరచు అనారోగ్యానికి గురవడం వంటి లక్షణాలు కనబడితే తక్షణమే సమీప ఆరోగ్య కేంద్రం వైద్యులకు చూపించాలన్నారు. అతిసార వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సబ్బుతో చేతులు శుభ్రంగా కడుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఎల్లప్పుడూ మరుగుదొడ్డి ఉపయోగించడం, సురక్షిత తాగునీరు తీసుకోవడం, తగినంత పోషకాహారం తీసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, వంట చేయడానికి ముందు, ఆహారం తినడానికి ముందు, జంతువులను తాకిన తర్వాత, పిల్లలకు ఆహారం ఇచ్చే ముందు, ప్రతి ఒక్కరూ సబ్బుతో చేతులను శుభ్రంగా కడుకోవాలన్నారు. అతిసార వ్యాధి బారిన పడినవారు ప్రతి విరోచనం తర్వాత ఒఆర్ఎస్ ద్రావణాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, 14 రోజులపాటు ప్రతిరోజు జింకుమాత్ర వేసుకుని వైద్యులు సూచించిన ఆరోగ్య సూత్రాలను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.ఈ సందరరేగా "అతి సార వ్యాధి నుండి మీ పిల్లలను రక్షించండి" "అతిసార వ్యాధి నివారణ చర్యలు" 'మీ చేతులు ఎప్పుడు కడుక్కోవాలి?" "ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేయు విధానం" "ప్రమాద సంకేతాలు" వంటి నాలుగు గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జి.గీతాబాయి, డి సి హెచ్ ఎస్ డా.పి.సూర్యనారాయణ, డిఈవో ఇ.నారాయణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సుధా లక్ష్మీ, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, ఐ సి డి ఎస్ పి.డి. డి.లక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com